తీన్మార్
తెలుగు దినపత్రిక

# చలికాలంలో వచ్చే వ్యాధులు

శీతాకాలం ప్రారంభమైంది. చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి పిల్లల నుండి పెద్దల వరకు గజగజ వణుకుతున్నారు, చలితో ఇబ్బందిపడుతున్నారు. ఇక చలికాలంలో ప్రధానంగా స్వైన్ ఫ్లూ, న్యుమోనియా విజృంభిస్తాయి. న్యుమోనియా చాపకింద నీరులా వ్యాపిస్తుంది. ఆస్పత్రులలో రోగుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. ముఖ్యంగా చిన్నారులపై ఈ వ్యాధి ప్రభావం అధికంగా ఉంది. రోజూ వందలాది మంది బాధితులు ఆస్పత్రులకు వస్తున్నారు. 70% వైరస్‌ల వలన, 30% బాక్టీరియా ప్రభావంతో ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇవే కాకుండా ఆస్తమా, సిఒపిడి, బ్రాంకైటిస్ తదితర ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే వారికి వాతావరణ మార్పుల వల్ల మరిన్ని సమస్యలు వస్తున్నాయి. చలికాలం వచ్చిందంటే చాలు న్యూమోనియా, స్వైన్‌ఫ్లూ వంటివి విజృంభించే అవకాశాలు మెండుగా వున్నాయి. అయితే కొన్ని ముందస్తు జాగ్రత్తలతో వీటి ముప్పు తప్పించుకోవచ్చు. మనల్ని మనం రక్షించుకోవచ్చు. తీవ్రమైన చలి వల్ల న్యుమోనియా పెరుగుతుంది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడమే స్వైన్‌ఫ్లూ, న్యుమోనియా వ్యాధులు పెరగడానికి ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. ఆహారం, తాగే నీటి ద్వారా అంటువ్యాధులు సోకే ప్రమాదం ఎక్కువ. వేడిగా వున్నప్పుడే ఆహారం తీసుకోవాలి. ఎల్లప్పుడూ గోరువెచ్చని నీటిని తాగాలి. ముఖ్యం గా పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నెలలు నిండని శిశువులు, అప్పుడే పుట్టిన పిల్లలను తాకే ముందు వ్యక్తిగత శుభ్రతలను పాటించాలి. 65 ఏండ్లు పైబడితే వ్యాధి నిరోధక శక్తి క్షీణిస్తుంది. కావున వీరిలో ఏ రకమైన న్యుమోనియా వచ్చినా ప్రమాదం కలుగుతుంది. స్వైన్‌ఫ్లూ అధికంగా విస్తరిస్తున్న నేపథ్యంలో గుంపుల్లోకి వెళ్ళకపోవడం మంచిది. తుమ్మినా, దగ్గినా చేతి రుమాలు గాని, కర్చీఫ్‌ను గాని అడ్డం పెట్టుకోవాలి. బయటి నుండి ఇంట్లోకి వచ్చే ముందు కాళ్ళు చేతులు కడుక్కోవాలి. మరుగుదొడ్లు వినియోగించిన తరువాత, భోజనం చేసే ముందు కాళ్ళు చేతులు కడుక్కోవాలి. దీర్ఘకాలిక వ్యాధులుతో బాధపడుతున్నవారు ఈ వ్యాధులకు సంబంధించిన టీకాలు తీసుకోవడం మంచిది. తరచూ దగ్గు వస్తుంది. దగ్గేటపుడు చాతిలో నొప్పితో పాటు శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. శారీరకంగా బలహీనపడతారు. న్యుమో అంటే గాలి. న్యూమోన్స్ అంటే ఊపిరితిత్తులు. ఐటిస్ అంటే ఇన్ఫెక్షన్ అందుకే న్యుమోనియా లేదా న్యుమోనైటిస్ అనే పేరు వచ్చింది. ఈ వ్యాధుల వల్ల జ్వరం, చలి, ఒంటినొప్పులు ఎక్కువగా వుంటాయి. సాధారణంగా శ్వాసరేటు నిమిషానికి 12 ఉండాలి. కాని న్యుమోనియా వ్యాధిగ్రస్థుల్లో 25 నుండి 30 వరకు ఉంటుంది. ఇన్ఫెక్షన్ తర్వాత స్పందన రేటు 100/60 కన్నా తక్కువగా ఉంటుంది. ఆక్సిజన్ శాతం కూడా తగ్గిపోయి సాధారణంగా ఉండాల్సిన 98 కన్నా తక్కువ అవుతుంది. మన శరీరంలో సాధారణంగా 7- 11 వేల తెల్లరక్త కణాలుంటాయి. కాని న్యుమోనియా వ్యాధికి గురైన వ్యక్తిలో 30 వేల కణాల వరకు పెరిగిపోతుంది. గత కొంత కాలంగా 14 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 9 గం. వరకు చలి వణికిస్తుంది. ఈ నేపథ్యంలో పిల్లలు, పెద్దలు బయటకు రాకపోవడమే మంచింది. పిల్లలకు స్కూళ్ళకు పంపే ముందు వేడిమి దుస్తులు, ఉన్ని దుస్తులు, షూ, చేతికి గ్లౌజులు ధరించేలా చూడాలి. కాచి చల్లార్చిన నీటిని, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలి. ఉదయాన్నే లేచి నడకకు వెళ్ళడం నగరాలు, పట్టణాల్లో సాధారణం. అయితే మిగతా కాలాలతో పోల్చితే శీతాకాలంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 6 నుండి 8 గం. మధ్య పొగమంచుతో కాలుష్యం కలిసి ఉంటుంది. బాగా ఎండ వచ్చే వరకు అదే పరిస్థితి. ఉదయం పూట నడకకు వెళ్ళేవారు దీనిని పీల్చడం ద్వారా శ్వాసకోశ సమస్యల బారినపడే ప్రమాదం ఉంది. ఈ 3 నెలలు ఉదయం 7.30 తర్వాతే నడకకు వెళ్లడం మంచిది. ముక్కు, చెవులు, ముఖం కప్పేలా మంకీ క్యాపులు ధరించడం, చేతులకు గ్లౌజులు వేసుకోవడం మంచిది. నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, అపుడే పుట్టిన శిశువులు, అయిదేళ్ళలోపు చిన్నారులు, గర్భిణులు, అవయవ మార్పిడి చేసుకున్నవారు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారు జాగ్రత్తగా ఉండాలి. అత్యంత అప్రమత్తతతో మెదలాలి. అలాగే కొన్ని ఆహార నియమాలను కూడా పాటించాలి. సీజన్లు మారినప్పుడల్లా సహజంగానే మనకు పలు రకాల సమస్యలు వస్తుంటాయి. అయితే చలికాలంలో శ్వాసకోశ సమస్యలతో పాటు జీర్ణ సమస్యలు కూడా వస్తుంటాయి. మలబద్ధకం వస్తుంటుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీంతో పాటు కొందరు చలికి తట్టుకోలేకపోతుంటారు. అలాంటి వారు ఈ సీజన్‌లో ఆహార నియమాలు పాటించాలి. దీంతో చలి నుంచి బయట పడడమే కాదు, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. అలాగే జీర్ణ సమస్యలు ఉండవు. చిలగడ దుంపలను ఉడికించి వాటిపై ఉప్పు, మిరియాల పొడి చల్లుకుని అలాగే తినవచ్చు. లేదంటే కూర రూపంలోనూ తీసుకోవచ్చు. కొందరు వీటిని పచ్చిగానే తినేస్తారు. వీటిని తినడం వల్ల శరీరం వెచ్చగా కూడా ఉంటుంది. చలికాలంలో వచ్చే శ్వాసకోశ వ్యాధుల నుంచి దానిమ్మ మనకు రక్షణనిస్తుంది. శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఎర్ర రక్తకణాలు ఎక్కువగా ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు, పాస్ఫరస్ సమృద్ధిగా ఉంటాయి. గుండె సంబంధ వ్యాధుల నుంచి రక్షణనిస్తుంది. ఈ సీజన్‌లో తినదగిన పండ్లలో దానిమ్మ ఒకటి. పాలకూరలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఈ కాలంలో మనకు సంక్రమించే వ్యాధుల నుంచి కాపాడతాయి. అంతేకాకుండా ఐరన్ ఎక్కువగా లభిస్తుంది. కాల్షియం ఎక్కువగా ఉండడం వల్ల ఎముకలకు బలం చేకూరుతుంది. కండరాలు సులభంగా కదులుతాయి. బిగుసుకోవు. ప్రతి రోజూ పాలకూరను తింటుంటే సీజనల్ వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. చలికాలంలో రాత్రే కాదు పగటి పూట కూడా వాతావరణం చల్లగానే ఉంటుంది. దీంతో శరీర ఉష్ణోగ్రత క్రమబద్ధంగా ఉండదు. అయితే నువ్వులతో చేసిన ఆహార పదార్థాలను తీసుకుంటే శరీరంలో వేడి పెరిగి శరీర ఉష్ణోగ్రత ఒకే స్థాయిల్లో ఉంటుంది. ఇలా ఉండడం మనకు ఎంతగానో మేలు చేస్తుంది. అంతేకాదు నువ్వులతో చేసిన ఆహార పదార్థాలను తినడం వల్ల ఐరన్, కాల్షియం, మాంగనీస్, మెగ్నిషియం, కాపర్ వంటి పోషకాలు ఎన్నో మనకు లభిస్తాయి. ఇవి ఈ కాలంలో మనకు ఎంతగానో అవసరం అవుతాయి.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

పెబ్బేరు, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా శుక్రవారం పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు రామానుజం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రామానుజం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. గణితానికి సంబంధించిన అంశాలు అర్థమయ్యే విధంగా విద్యార్థినులు కృత్యాలు తయారు చేసి ప్రదర్శించారు. కూడికలు, తీసివేతలు సులభంగా అర్థమయ్యే రీతిలో చిన్న నాటిక ద్వారా గణిత ఉపాధ్యాయులు గోవర్దన్ రెడ్డి వివరించారు. క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు ఎంఎన్.విజయ్ కుమార్, నాగన్న, రాజశేఖర్ గౌడ్,



నరేందర్ గౌడ్, మల్లికార్జున్, వరలక్ష్మి, అరుణశ్రీ, పర్వీన్ సుల్తానా, దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో బీజేపీ అరాచక పాలన కొనసాగుతుంది

## – యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా



పెబ్బేరు, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): ప్రస్తుతం దేశంలో బీజేపీ అరాచక పాలన కొనసాగుతుందని, భద్రత వైఫల్యంపై కేంద్రం సమాధానం చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. పార్లమెంటులో విపక్ష ఎంపీల సస్పెన్షన్ కు నిరసనగా శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ సభలో చోటు చేసుకున్న భద్రత వైఫల్యంపై బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ అరాచక పాలన కొనసాగు తుందని, భద్రత వైఫల్యంపై కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన విపక్ష ఎంపీలు సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. మొత్తం 146 మందిపై వేటు పడడం బిజెపికి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని ఆయన విమర్శించారు. పార్లమెంటు చరిత్రలోనే ఇంత పెద్ద సంఖ్యలో సభ్యులు సస్పెండ్ కావడం ఇదే మొదటిసారి అని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్రాములు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్వాల సాయి తేజ గౌడ్, రాంపురం నాగరాజు, నరసింహ నాయుడు, గంధం రాజు, సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధూపం సర్వేశ్, వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, శివ, నరేష్, యూత్ నాయకులు గంధం అంజి, అశోక్, మహేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

నేరేడుచర్ల, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త గణిత పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి మహోత్సవాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ భారతీయ గణిత విజ్ఞానానికి గర్వకారణమని వారి స్ఫూర్తితో విద్యార్థులు గణితంలో రాణించాలని కోరారు. విద్యార్థిని, విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖనం క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు విద్యార్థులు రామానుజన్ సంఖ్య 1729 ఆకారంలో కూర్చొని నివాళులర్పించారు. కొనతం చిన్న వెంకటరెడ్డి గణేష్ రెడ్డి విద్యార్థులకు బహుమతులు మిఠాయిలు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, సభ్యులు గుండా సత్యనారాయణ, గంట రంగారెడ్డి,



చిత్రం విశ్వనాథ్, కనకయ్య, వార్డెన్ సైదులు, ఇంకా ఉపాధ్యాయులు పై నరసకుమారి ఎం.సైదులు, రషీద్ ఖాన్, శౌరి అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, కళ్యాణి, రవి, కృష్ణ ప్రసాద్, కే.శ్రీనివాసరావు, స్రవంతి, కల్పన, శ్రీనివాస్ రెడ్డి, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ - రెయిన్బో లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు





పాలేరు ప్రతినిధి, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో గల గ్లోబల్ రెయిన్బో పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఎర్షాద్ అహ్మద్ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించాలంటే గణితం పునాది లాంటిదని అలానే గణితాన్ని కష్టంతో కాకుండా ఇష్టంతో నేర్చుకుంటూ దానిలోని మెలకువలు తెలుసుకొని నైపుణ్యం సాధించాలని సూచించారు. అలాగే విద్యార్థులచే ప్రదర్శింపబడిన గణిత నమునాలను ఎంతో ఆకర్షించాయని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, పాఠశాల ఇంచార్జ్ పాపారావు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): 2023-24 విద్యా సంవత్సరానికి గానూ జిల్లా లోని ప్రభుత్వ, మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో 5 నుంచి 10 వ తరగతి వరకు చదువుచున్న విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు (ఫ్రెష్ మరియు రెన్యువల్) కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి యం. జయపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 100% ప్రీ మెట్రిక్ (ఫ్రెష్ మరియు రెన్యువల్) ఉపకార వేతనాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు నమోదు చేయుటకు మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సహాయ షెడ్యుల్డ్ కులముల అభివృద్ధి అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థుల ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ 100% జరిగేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల యొక్క బ్యాంక్ అకౌంట్ వివరములు తప్పనిసరిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న 2022-23 ప్రీ మెట్రిక్ హార్డ్ కాపీలు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి యాదాద్రి భువనగిరి కార్యాలయములో త్వరగా సమర్పించాలని కోరారు. విద్యార్థుల ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ ప్రీ మెట్రిక్ (ఫ్రెష్ మరియు రెన్యువల్) కోసం ఈ-పాస్ వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in నందు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించాలి

## – ఆటో యూనియన్ అధ్యక్షులు మిట్టపల్లి పాండు గౌడ్

ఆలేరు, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించాలని కొలనుపాక ఆటో యూనియన్ అధ్యక్షులు మిట్టపల్లి పాండు గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆటో కార్మికులకు జీవన భృతి కింద నెలకు 15 వేలు అందజేసి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్



నాయకులు ఐల మల్లయ్య, రాగం కరుణాకర్, శిల్పక్కల క్రాంతి, తేరాల పరిశి, తదితరులున్నారు.

# కొలనుపాక లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



ఆలేరు, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రామచంద్రయ్య, గణిత ఉపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్, రేష్మ, శ్రీనివాస్, ఇతర ఉపాధ్యాయులు సత్యవతి, సైదా, లింగయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రజల చిరకాల కోరిక నెరవేరుస్తాం



## – ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య

ఆలేరు, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): ఆలేరు పట్టణంలోని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను శుక్రవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు ప్రజల చిరకాల కోరిక అయినా రైల్వే అండర్ ప్లస్ బ్రిడ్జి నిర్మాణ పనులను శంకుస్థాపన చేసి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆలస్ గెస్ట్ హౌస్ లో ఆర్ అండ్ బి జిల్లా అధికారులతో బ్రిడ్జి నిర్మాణ పనులపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొందరాజు వెంకటేశ్వర్ రాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ యువజన, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు ఉన్నారు.

# ఆలేరును రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలి



## – ఎంపీపీ గంధ మల్ల అశోక్

ఆలేరు, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): ఆలేరు రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరుతూ శుక్రవారం ఆలేరుకు విచ్చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్యకు ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోక్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండాజ్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్, సారాజపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాంతి నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంపరాజు వెంకటేశ్వర్ రాజ్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా పివి రావు 18వ వర్ధంతి



వలిగొండ, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద పివి రావు 18 వ వర్ధంతిని పురస్కరించుకొని మాల మహానాడు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల యాదగిరి ఆధ్వర్యంలో మాలలు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ మండల కార్యదర్శి మమిండ్ల రత్నయ్య మాల మాట్లాడుతూ పివి రావు తన కుటుంబ శ్రేయస్సు కన్నా కులమే ముఖ్యమని వర్గీకరణకు వ్యతిరేకంగా తన ఉన్నత ఉద్యోగాన్ని వదులుకొని ఎస్సీ వర్గీకరణను అడ్డుకొని దళితులను ఐక్యంగా ఉంచిన ధీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామచంద్రం, రాపోలు పవన్ కుమార్, గుర్నాథ్ పల్లి మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క స్వామి, ఈసం రాజు బందెల దేవదాస్, జక్క రాజు, కుసంగి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

**- సీఎంవో రాజశేఖర్**





పాలేరు ప్రతినిధి, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్(సీఎంవో) రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తుర్కగూడెం రోడ్డులో ఉన్న ఇటుక బట్టీల వద్ద ఒడిషా కార్మికులతో మాట్లాడారు. బడీడు పిల్లలను బడికి పంపించాలన్నారు. బాల కార్మికులను ఇటుక బట్టీలలో పనికి పెట్టుకోరాదని నిర్వహకులకు సూచించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక కారణాలతో విద్యార్థులు పాఠశాలలకు దూరంగా ఉంటున్నారన్నారు. ఇటుక బట్టీలు, కర్మాగారాలు, దుకాణాలు, హొటళ్లు, గొర్రెల కాపారులుగా పని చేస్తున్నారన్నారు. జిల్లాలో బడి బయటి, మధ్యలోనే చదును మానేసిన పిల్లలను గుర్తించే సర్వే ముమ్మరంగాకొనసాగుతుంద న్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంతో పాటు వారిని మళ్లీ బడికి పంపే ందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదన్నారు. ఈ కార్యక్రమలో సీఆర్పీ ఎస్కే జాఫర్, స్ట్రాంగ్ టీచర్ పాపారావు, తగితరుకు పాల్గొన్నారు.

# రైతులు అధిక దిగుబడి నిచ్చే విత్తనాలను ఎంచుకోవాలి





పాలేరు ప్రతినిధి, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): రైతులు అధిక దిగుబడి నిచ్చే విత్తనాలను ఎంచుకోవాలని లైకో కంపెనీ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలో ఆడెపు గురవయ్య రైతు వ్యవసాయ క్షేత్రంలో కర్ణ వెరైటీ పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు వచ్చి మిరప తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ కర్ణ ఎల్వైసీ 506 సన్న రకం మిరప విత్తనాలు వర్షభావ పరిస్థితులను, చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. రైతులు అధిక పురుగు మందులు పిచికారి చేయకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించే లాభాలు అర్దించవచ్చు సాయి సీడ్స్ డీలర్ వినయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సీడ్స్ డీలర్ గణపారపు వినయ్, కంపెనీ ప్రతినిధులు సంపత్, వెంకటేశ్వరరావు, రవీందర్ రావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# సమీక్షల పేరుతో సంతాప సభలు బిఆర్ఎస్

**- చెక్కులను బాధితులకు ఇవ్వకుండా దాచిన మాజీ ఎమ్మెల్యే**

**- ఎమ్మెల్యే జిఎంఆర్ సహకారంతో బాదితులం దరికీ న్యాయం చేస్తాం**

**- కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్**



దేవరకద్ర ప్రతినిధి, డిశంబర్ 22(తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన బిఆర్ఎస్ పార్టీ సమీక్షల పేరుతో సంతాప సభలు నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్ విమర్శించారు. శుక్రవారం నాడు కొత్తకోట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గత ఎన్నికల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, ఎంతో మందికి ఇచ్చానని అరిగిపోయిన టేపురికార్డు వలే మాట్లాడారని, కానీ నిజమైన బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైనా వారికి ఇవ్వకుండా దాచి పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొత్తకోట పట్టణానికి చెందిన రాజ గురువు అనే కిరాణం షాప్ యజమాని కుమార్తె కుమారి ఐశ్వర్య యాక్సిడెంటుకు గురై హైదరాబాద్ లోని గ్లోబల్ హాస్పిటల్ లో చేరగా చికిత్స కోసం 9,81,890 బిల్లు ఖర్చు అయిందని, అయితే ఈవిషయంపై అప్పటి ఎమ్మెల్యేని కలవగా తేదీ 15/12/2021 న సీఎం రిలీఫ్ ఫండుకు దరఖాస్తు చేశారని, కానీ నేటి వరకు చెక్కు మంజూరు కాలేదని చెప్పుకుంటూ వచ్చారన్నారు. ఈ విషయంపై నిన్న మమ్మల్ని సంప్రదించగా మేము దీనిపై విచారణ చేయగా 13/06/2022న రెండు లక్షలు మాత్రమే మంజూరైందని, చెక్కు అప్పటి ఎమ్మెల్యేకి పంపించామని సెక్రటేరియట్ అధికారులు తెలిపారన్నారు. ఏడాదిన్నర కిందట మంజూరైతే నేటి వరకు మంజూరైన చెక్కు బాధితులకు ఇవ్వకుండా వారిని తీవ్ర మనోవేదనకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకటిన్నర సంవత్సర కాలంగా అతనికి మంజూరైన చెక్కు ఎందుకు ఇవ్వలేదో మాజీ ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత పదేళ్లుగా నియోజకవర్గంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ నాయకులు తమకు అనుకూలంగా లేనివారికి, వారి అవినీతి ప్రశ్నించే వారికి, అప్పటి ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. అవినీతి, అక్రమాలతో పాటు ఇవన్నీ కూడా ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఓటమికి కారణమయ్యాయన్న సంగతి గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ మధ్య బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలోని మండలాల్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశాలలో ఓటమికి గల కారణాలు విశ్లేషించుకోకుండా సంతాప సభలో మాదిరిగా ఏడుస్తున్నారని అది చూసి నియోజకవర్గ ప్రజలు సమీక్ష సమావేశాలా లేక సంతాప సభలా అని నవ్వుకుంటున్నారన్నారు. మీరు ప్రజలకు మంచి చేసి ఉంటే ఎందుకు ఈ గతి వచ్చేదో ఒక్కసారి పున రాలోచించుకోవాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో చెక్కులు రాక సమస్యలు ఎదుర్కొంటున్న వారెవరూ అద్దైర్యపడవద్దని, ప్రతి ఒక్కరికి స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సహకారంతో న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మాజీ సర్పంచ్ బాలస్వామి, బాధితుడు రాజగురువు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బోయేజ్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, హరీష్ రెడ్డి, ముంత లక్ష్మయ్య, సాయులు యాదవ్, మ్యాదరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన గొంగిడి సునీత రెడ్డి





రాజాపేట, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గం లోని క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మోత్కుపల్లి ప్రవీణ్ స్వప్నల కుమార్తె విజ్ఞానిత ప్రధమ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి విజ్ఞానికకు ఆశీస్సులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాల్ లక్ష్మి, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి జల్లా బిక్షపతి గౌడ్, సట్టు తిరుమలేష్, సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కర్ల కరుణాకర్ రెడ్డి, కోరుకొప్పుల వెంకటేష్ గౌడ్, కటకం స్వామి,పల్లె సంతోష్ గౌడ్, సంధిలా భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, రేగు సిద్దులు, బెడుద వీరేశం, బొంగోని ఉప్పలయ్య, గంధ మల్ల సురేష్, మోత్కుపల్లి బాలకృష్ణ, మండల బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాంటిసోరి పాఠశాల లో జాతీయ గణిత దినోత్సవం

**- శ్రీనివాస రామానుజన్ ప్రపంచం గర్వించ దగ్గ మేధావి**

**- మాంటిసోరి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ లలితా దేవి**






రాజాపేట, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలో ని మాంటిసోరి ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ లలితా దేవి ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు రామానుజం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రామానుజం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లలితా దేవి మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ అపార గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు. వారు ప్రపంచానికి ఆర్జిబ్రా, నంబర్ థీయిరి, మాక్ థిటా ఫంక్షన్ మొదలగువాటిని కనుగొని క్యాన్సర్ నివారణకు మందును కన్నుగోనుటకు దోహదం చేశారని విద్యార్థులకు తెలియజేశారు. శ్రీనివాస రామానుజన్ ప్రపంచం గర్వించ దగ్గ మేధావి అని, 15 ఏళ్ళ వయస్సు లోనే పెద్ద ప్రొఫెసర్లకే సాధ్యంకాని ఆల్జీబ్రా, అనలైటికల్ జామెట్రి సిద్ధాంతాలను ఎలాంటి పుస్తకాలు లేకుండా కనుగొన్నారని ప్రిన్సిపల్ లలితా దేవి గుర్తు చేశారు. అంతక ముందు పాఠశాలలో గణితానికి సంబంధించిన అంశాలు అర్థమయ్యే విధంగా విద్యార్థినులు కృత్యా లు తయారు చేసి ప్రదర్శించారు. కూడికలు, తీసివేతలు సులభంగా అర్థమయ్యే రీతిలో చిన్న నాటిక ద్వారా వివరించారు. అనంతరం పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువా వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, పాఠశాల బృందం, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా పార్క్ ధర్నాకు తరలిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- ప్రజాస్వామ్యాన్ని కాపాడండి**

**- మద్దతు తెలిపి మాట్లాడిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్**



తుర్కపల్లి, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నియంతృత్వాన్ని ప్రదర్శిస్తూ, 141 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గ మైన చర్య అని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ విమర్శించారు. శుక్రవారం హైదరబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్ళి ధర్నాలో పాల్గొని తమ మద్దతు తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ఎంపిలు ప్రశ్నలు అడగడం ఇప్పుడు నేరంగా మారిందా అని ప్రశ్నించారు. పార్ల మెంట్ లో సెక్యూరిటీ లోపాలపై ఇంతవరకు ప్రకటన విడుదల చేయక పోవడం సిగ్గు చేటన్నారు. ఇండియా కూటమి ఎంపీలందరూ ఇట్టి విషయమై పట్టు బడితే సస్పెన్షన్ చేస్తారా అని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం చేస్తున్న దుర్మా ర్గాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషన్ నాయక్, బూపాల్ రెడ్డి, పోచయ్య, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా సర్వసభ్య సమావేశం

**- అధికారులు రానప్పుడు సభలు, సమావేశా లెందుకు....?**

**- ఫీల్డ్ అసిస్టెంట్లు సైట్ల వద్దకు రాకుండా పేర్లు మస్టర్లలో నమోదు చేస్తున్న వైనం**

**- నిరుపేదలకు కాకుండా ప్రభత్వ ఉద్యోగులకు, రెండేసి ఇళ్లు ఉన్న వారికి మంజూరు**

**- ఆధార్ సెంటర్లు పూర్తి స్థాయిలో పని చేసేలా చూడాలి**

**- ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు**

**- రుణాలపై, రుణ మాఫీపై విస్తృతంగా అవగాహన కల్పించాలి**




పెబ్బేరు, డిసెంబర్22 (తీన్మార్ న్యూస్): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆవుల శైలజ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం రసాబసాగా జరిగింది. మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అధికారులు జనరల్ బాడీ మీటింగ్ హాజరు కాకసోవడంతో మిరప పంట వేసిన గ్రామాల సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రానప్పుడు సభలు, సమావేశాలెందుకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఫిబ్రవరి 15 వరకు డీ19 కాలువకు నీటిని విడుదల చేయాలని కోరారు. ఈ విషయమై జడ్పీచైర్మన్ లోక నాథ్ రెడ్డి స్పందిస్తూ వెంటనే ఇరిగేషన్ ఎస్ఈ సత్యశీలా రెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. సమస్య పరిష్కారమయ్యేలా చొరవ చూపుతామని హామి ఇచ్చారు. అనంతరం పలువరు సర్పంచులు కొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. గుమ్మడం గ్రామంలో ఇప్పటి వరకు కరెంటు ఫోల్ కు ఐరన్ మెటీరియల్ రాలేదని, నర్సరీలో వైర్లు కిందకు వేలాడుతున్నాయని, ప్రమాదకరంగా ఉన్నాయని విద్యుత్ అధికారులకు ఎన్నో సార్లు పిర్యాదు చేసినా పట్టుంచుకోవడం లేదని చెప్పారు. అదేవిధంగా డబుల్ బెడ్రూం ఇళ్ల విషయంలో నిరుపేదలకు కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు, రెండేసి ఇళ్లు ఉన్న వారికి మంజూరు చేసి లిస్ట్ ప్రభుత్వానికి పంపారని చెప్పారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోకపోతే కోర్టుకు వెళ్లాల్సి వస్తుందని గుమ్మడం సర్పంచు సువర్ణ చెప్పారు. అదేవిధంగా మరి కొందరు మాట్లాడుతూ పెబ్బేరులోని ఆధార్ సెంటర్లు పూర్తి స్థాయిలో పని చేసేలా చూడాలని, మరో రెండు సెంటర్లు కొత్తగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధిహామి పథకంలో పని చేయని వారి పేర్లను కూడా ఫీల్డ్ అసిస్టెంట్లు సైట్ల వద్దకు రాకుండా మస్టర్లలో నమోదు చేస్తున్నారని, వారిపై నచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జడ్పీ చైర్మన్ లోక నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరించేలా చూడాలని చెప్పారు. అభివృద్ధి అనే నిరంతర ప్రక్రియ అని, ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆగొద్దని అన్నారు. సమావేశానికి వచ్చే ముందు మహిళా సర్పంచుల భర్తలు తనను కలిశారని, సమస్యలన్నింటినీ ఏకరువు పెట్టారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, కాకపోతే కొన్ని పనులకు బిల్లులు రాలేదని అన్నారు. అవి కూడా ఇప్పుడు ఈ ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. మండలంలో ఉన్న మహిళా ప్రతినిధులు స్వయంగా ఎదగాలని, లింగ వివక్షను పారదోలాలని, అప్పుడే భవిష్యత్తు ఊహకందనంత విధంగా ఉంటుదని పిలుపునిచ్చారు. ప్రతి అధికారి, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ రైతులకు, ప్రజలకు బ్యాంకు రుణాలపై, రుణ మాఫీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని చెప్పారు. బ్యాంకు రెన్యూవల్స్ త్వరగా పూర్తి చేయించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి చేరే చూసే బాధ్యత తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శైలజ, జడ్పీటీసీ పద్మ, తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు, అధికారులు పాల్గొన్నారు.



# భారీగా తగ్గిన ఈవీ టూ వీలర్స్ అమ్మకాలు

ఏప్రిల్‌లో విద్యుత్ టూ వీలర్స్ అమ్మకాలు గణనీయంగా తగ్గాయి. వాహన్ వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం మార్చిలో 82,292 యూనిట్లు అమ్ముడయ్యాయ. ఏప్రిల్‌లో అమ్మకాలు 62,581 యూనిట్లకు పడిపోయాయి. ఫేమ్ సబ్సిడీ విషయంలో కేంద్రం ప్రభుత్వం హీరో ఎలక్ట్రిక్, ఒకినావా కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంది. ఈ రెండు కంపెనీలు నిబంధనలు ఉల్లంఘించడంతో సబ్సిడీకి అనర్హతగా ప్రకటించింది. విద్యుత్ టూ వీలర్ తయారీ కంపెనీలు ఒకినావా,హీరో ఎలక్ట్రిక్, ఏథర్ ఎనర్జీ, టీవీఎస్ విక్రయాలు ఏప్రిల్‌లో నాలుగు నెలల కనిష్టానికి పడిపోయాయి. ఓలా ఎలక్ట్రిక్ మాత్రమే అమ్మకాల్లో వృద్ధిని నమోదు చేసింది. ఏప్రిల్‌లో ఓలా 21,560 యూనిట్లను విక్రయించింది. ఇది మార్చిలో విక్రయాల కంటే ఎక్కువ. మొత్తం క్యాలండర్ ఇయర్‌లో ఓలానే అత్యధిక అమ్మకాలు జరిపింది. హీరో ఎలక్ట్రిక్, ఒకినావా రెండు కంపెనీలు ఫేమ్ సబ్సిడీ నిబంధనలు ఉల్లంఘించినట్లు కేంద్ర పరిశ్రమల శాఖ నోటీస్‌లు జారీ చేసింది. సబ్సిడీ పొందాలంటే 50 శాతం పరికరాల ను స్థానికంగా సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధనను ఈ రెండు కంపెనీలు ఉల్లంఘించాయని పరిశ్రమల శాఖ వీటిపై చర్యలు తీసుకుంది. సబ్సిడీకి అర్హతను ఈ కంపెనీలు కోల్పోయాయి. దీంతో మార్చితో పోల్చుకుంటే



ఏప్రిల్‌లో ఈ కంపెనీల అమ్మకాలు 43 శాతానికి పైగా పడిపోయాయి. మొత్తం విద్యుత్ వాహనాల విక్రయాల్లో ఈ రెండు సంస్థల వాటా 31 శాతం నుంచి ఏప్రిల్‌లో 10 శాతానికి పడిపోయింది. ఓలా ఎలక్ట్రిక్ మార్చిలో 21,389 యూనిట్లు విక్రయిస్తే, ఏప్రిల్‌లో 21,560 యూనిట్లు విక్రయించింది. టీవీఎస్ మార్చిలో 16,849 యూనిట్లు, ఏప్రిల్‌లో 8,718 యూనిట్లు, ఏథర్ ఎనర్జీ మార్చిలో 12,167 యూనిట్లు, ఏప్రిల్‌లో 7,675యూనిట్లు విక్రయించాయి. యాంపియర్ కంపెనీ మార్చి లో 9,344 యూనిట్లు, 8,257 యూనిట్లు, హీరో ఎలక్ట్రిక్ మార్చిలో 6,660 యూనిట్లు,3,278 యూనిట్లు, బజాజ్ చేతక్ మార్చిలో 4,542 యూనిట్లు, 3,974 యూనిట్లు, ఒకినావా మార్చిలో 4,510 యూనిట్లు, ఏప్రిల్‌లో 3,117 యూనిట్లు విక్రయించాయి.

# అసంపూర్తిగా మురుగుకాలువ

కరీంనగర్ : అయిదేళ్లకు ఒకసారి జరిగే శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. రెండు నెలలుగా అమల్లో ఉన్న ఎన్నికల కోడ్ మూడు రోజుల కిందట ముగిసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, అధికారులు ఎప్పటిలాగే యథావిధిగా కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారు. రెండు నెలలుగా ఎన్నికల కారణంగా పనుల్లో పురోగతి లేకపోగా, ఎన్నికల సంఘం పలువురు అధికారులు, ఉద్యోగులకు ఎన్నికల విధులను అప్పగించడంతో కార్యాలయాలు బోసిపోయాయి. అత్యవసర దస్త్రాలు, పనులు మినహాయిస్తే ఏ ఒక్కటీ ముందుకు కదలలేదు. మరో ఆరు నెలల వరకు నగరాలు, పట్టణాల్లో ఎలాంటి ఎన్నికలు లేకపోవడంతో ఆ లోపు పూర్తి చేసుకోవాల్సిన అవసరముంది. ముఖ్యంగా కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో స్మార్ట్‌సిటీ, సీఎంఏ నిధులు, జనరల్ ఫండ్, సుడాకు సంబంధించిన అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఎన్నికలను కారణంగా చూపించడంతో అభివృద్ధి పనులకు అంతరాయం కలిగింది. ప్రధానంగా కూడళ్ల సుందరీకరణ, సమీకృత మార్కెట్ల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఎన్నికల కోడ్ రాకముందు హడావుడిగా రూ.132 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. అన్ని డివిజన్లలో ఒకటెండ్రు చోట్ల ప్రారంభించి పూర్తి చేయగా మిగతా చోట్ల నత్తను మించి పోటీ పడుతున్నట్లుగా తయారైంది. పలు వీధుల్లో తవ్వి మురుగుకాలువలు, రహదారులు అసంపూర్తిగా వదిలేశారు. కొన్ని చోట్ల అయితే 20 రోజులుగా రాకపోకలు సాగించకుండా మారడంతో ఆయా ప్రాంతవాసులు అవస్థలు పడుతున్నారు. ఒక వైపు పూర్తి చేయడం, మిగతా వైపు వదిలేయడంతోనే సమస్యలు వస్తున్నాయి. వర్షం చినుకులతో బురదగా మారిందని ఆ



ప్రాంతవాసులు ఆగ్రహిస్తున్నారు. అభివృద్ధి పనులతోపాటు ప్రజలకు సంబంధించిన దస్త్రాలు, ఫిర్యాదులు పరిష్కరించేందుకు విభాగాల వారీగా మేయర్, కమిషనర్‌తోపాటు విభాగాల అధికారులు వరుస సమీక్షలు ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు చేపడితే ప్రజలకు సౌకర్యంగా మారనుంది. నగర పాలక సంస్థ పరిధిలో రహదారులు, మురుగుకాలువలు, తాగునీటి పైపులైన్లు, కమ్యూనిటీ భవన నిర్మాణాల కోసం సాధారణ నిధులు సుమారు రూ.20 కోట్లకు టెండర్లు పిలవాలని నిర్ణయించారు. కొన్నింటిని పిలవగా మిగతావి ఆన్‌లైన్ చేసే లోపే ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. టెండర్లు పూర్తయిన వాటికి ఖరారు చేసి, మిగతా పనులకు తిరిగి టెండర్ నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంది. సుడా పరిధిలోని గ్రామాల్లో సెంట్రల్ లైట్లు బిగించేందుకు, మానకొండూర్ చెరువు అభివృద్ధి, ఇతర పనులు చేసేందుకు రూ.17 కోట్లతో టెండర్లు పిలిచేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది.

# సంఘాల పేరు.. వ్యాపారం జోరు!

ఆదిలాబాద్ : పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ కల్యాణ మండపం ఓ ఉద్యోగ సంఘానికి చెందినది. శుభకార్యాలకు అద్దెకు ఇచ్చి ఏటా రూ.లక్షల్లో ఆర్జిస్తున్నా.. వ్యాపార రుసుము చెల్లించడం లేదని బల్దియా సిబ్బంది స్పష్టం చేశారు. ఓ కుల సంఘానికి సంబంధించిన స్థలంలో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించారు. దీనికి సంబంధించి ఏటా ఆస్తి పన్ను రూ.17,608 చెల్లిస్తున్నారు. కానీ ఈ మండపానికి వ్యాపార రుసుము చెల్లించడం లేదు. జిల్లా కేంద్రంలో తోపుడు బండిపై వ్యాపారం చేసే నిరుపేదలు సైతం ప్రతిరోజూ బల్దియాకు తైబజారు పేరిట రూ.10 చెల్లిస్తున్నారు. కానీ కొన్ని కల్యాణమండపాల వారు మాత్రం నయా పైసా చెల్లించకుండా యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు. ఆయా సంఘాలకు చెందిన కల్యాణ మండపాలను అద్దెకు ఇచ్చి ఏటా రూ.లక్షల్లో ఆర్జిస్తున్నారు. సామాన్యులు ట్రేడ్ అనుమతులు తీసుకోకుంటే ఒత్తిడి చేసే బల్దియా అధికారులు వారి జోలికి వెళ్లడంలేదు. ఉద్యోగ, కుల సంఘాల వారు సమావేశాలు నిర్వహించుకునేందుకు, వారి సాధకబాధకాలు చర్చించుకునేందుకు అవసరమైన సంఘ భవనాల కోసం ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తుందన్న విషయం తెలిసిందే. ఆదిలాబాద్ పట్టణంలో ఆయా సంఘాలకు చెందిన స్థలాలు ప్రస్తుతం రూ.వందల కోట్ల విలువ చేస్తాయి. అయితే వాటి యాజమాన్యాలు సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసుకునేందుకు ఆ స్థలాలను వ్యాపారపరంగా వినియోగిస్తున్నాయి. అనుమతి లేకున్నా కల్యాణ మండపాలను నిర్మించి శుభకార్యాల నిమిత్తం అద్దెకు ఇస్తున్నారు. కొన్ని సంఘాల వారు ఇతరులతో ఏటా కొంత మొత్తానికి ఒప్పందం చేసుకుని లీజుకు ఇచ్చేశారు. ఫంక్షన్ హాలును బట్టి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. ఇలా ఏటా దాదాపు రూ.20



లక్షలకు పైనే ఆర్జిస్తుండటం గమనార్హం. బల్దియా పరిధిలో ఆస్తులున్న వారు తప్పకుండా ఏటా ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఉద్యోగ సంఘాలకు సంబంధించిన భవనాలకు మాత్రం ఆస్తి పన్ను నుంచి మినహాయింపును ఇస్తూ గతంలో ప్రభుత్వం జీఓ జారీ చేసింది. ఇదే సాకుతో వారు కల్యాణ మండపాలను ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేస్తున్నా.. రుసుములు సైతం చెల్లించడం లేదని బల్దియా వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఏటా బల్దియా ఆదాయానికి గండి పడుతోంది. కుల సంఘాలకు చెందిన ఫంక్షన్ హాళ్లకు ఈ రెండింటికీ మినహాయింపు లేదు. వారు ఆస్తి పన్ను, వ్యాపారరుసుము చెల్లించాల్సి ఉంటుంది. తాజాగా బల్దియాలో కొత్త వ్యాపారరుసుము విధానాన్ని అమలు చేస్తుండడంతో.. ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. కల్యాణ మండపాల విస్తీర్ణాన్ని బట్టి రుసుము మహా అయితే రూ.50 వేల వరకు రావొచ్చు. రూ.లక్షల్లో ఆదాయం వస్తున్నా సదరు వర్గాలు వ్యాపార అనుమతులు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# వర్జీనియా రైతులను ఆదుకుంటాం



అశ్వారావుపేట, పాపిడిగూడెంతోపాటు సరిహద్దు ప్రాంతాలైన ఏపీలోని జీలుగుమిల్లి, తాటాకులగూడెం, కామయ్యపాలెం, రాసన్నగూడెం ప్రాంతాల్లో భారీ వర్షం, వరదలకు దెబ్బతిన్న వర్జీనియా పొగాకు తోటలను పరిశీలించారు. జంగారెడ్డిగూడెం వేలం కేంద్రం పరిధిలో సుమారు 5,000 హెక్టార్లలో వర్జీనియా పొగాకు తోటలకు నష్టం వాటిల్లిందని రైతుసంఘ నాయకులు తెలిపారు. పూర్తిగా దెబ్బతిన్న తోటలకు రూ.లక్ష, పాక్షికంగా దెబ్బతిన్న వాటికి రూ.50వేలు సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ఎం ఆదర్శయ, జంగారెడ్డిగూడెం సూపరింటిండెంట్ జై సురేంద్ర, క్షేత్ర అధికారులు జేసీ ప్రభాకరరెడ్డి, బాలాజీ, వెంకయ్య, రైతుసంఘ నాయకులు సత్రం వెంకట్రావు, గడ్డమణుగు సత్యనారాయణ, రెడ్డిబాబు, వేముల ప్రకాశరావు, సుంకవల్లి వీరభద్రరావు ఉన్నారు.

# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని కలిసిన ఆలయ

## నూతన ఈవో రామకృష్ణారావు



యాదగిరిగుట్ట, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామివారి ఆలయ నూతన ఈవో ఎం. రామకృష్ణారావు మర్యాదపూర్వంకంగా కలిశారు. రేపు ఉదయం జరగబోయే వైకుంఠ ఏకాదశీ ద్వారా దర్శన కార్యక్రమానికి స్వామివారి ప్రసాదం అందించి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు ఆలయ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఖని ప్రభుత్వ ఆస్పత్రిలో శిశువు మృతి



గోదావరిఖని:గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం కోసం వచ్చిన మహిళ కడుపులో శిశువు మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే శిశువు మృతిచెందిందని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మహిళ బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరిఖని బాపూజీనగర్‌కు చెందిన గర్భిణి రజితకు నెలలు నిండటంతో ప్రసవం కోసం ఆమెకుటుంబీకులు ప్రభుత్వ ఆస్పత్రికి బుధవారం తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నారు. నెలలు నిండాయని.. శస్త్రచికిత్స ద్వారా ప్రసవం చేయాలని కోరినా వైద్యులు కాలయాపన చేశారని ఆరోపించారు. గురువారం ఉదయం పరిస్థితి విషమించింది గర్భంలోనే బిడ్డ చనిపోయిందని వైద్యులు తెలిపారన్నారు. సాయంత్రం శస్త్రచికిత్స చేసి మృతి చెందిన శిశువును తమకు అప్పగించినట్లు చెప్పారు.కేవలం వైద్యుల నిర్లక్ష్యం వల్లే శిశువు మృతి చెందిందని ఆరోపించారు. రజిత భర్త పప్పుల గురుప్రసాద్‌తో పాటు కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారమిచ్చారు. కాగా మహిళకు ప్రసవానికి సంబంధించిన ఎలాంటి నొప్పులు రాలేదని ఖని ప్రభుత్వ ఆస్పత్రి స్త్రీవైద్య నిపుణురాలు అరుణ తెలిపారు. ఆమె ప్రసవానికి ఇంకా సమయం ఉండగా తెల్లవారు జామున పరిస్థితి ఒక్కసారిగా మారిందన్నారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పామన్నారు.

# అన్నదాత అభ్యున్నతికి కృషి

**- ముథోల్ విఠల్ రెడ్డి**


**- మక్క కొనుగోలు కేంద్రాల ప్రారంభం**



భైంసా : అన్నదాతల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ముథోల్ విఠల్ రెడ్డి పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. మండలంలోని మాటేగాంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ రాజేశ్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టే రైతుల శ్రేయస్సును ఆలోచించే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్సేనని స్పష్టం చేశారు. రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మండలంలోని మహాగాంలో ఏర్పాటు చేసిన బుద్ధ విగ్రహావిష్కరణకు రావాలని భీంయూత్ సభ్యులు కోరారు. ఈ నెల 5న విగ్రహావిష్కరణ ఉంటుందని తెలిపారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ రాజేశ్ బాబు, వైస్ చైర్మన్ జేకే పటేల్, డైరెక్టర్లను సన్మానించారు. అనంతరం వారు ను సత్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్, లింగా సర్పంచ్ దుప్పె గణేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ చాకేటి లస్మన్న, వైస్ చైర్మన్ సాయినాథ్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, భూమేశ్, మధుకర్ రెడ్డి, సోలంకి భీంరావు, ముత్యం రెడ్డి, రాంకుమార్, రౌతు రెడ్డి ఉన్నారు. రైతు పక్షపాతి అని ముథోల్ గడ్డిగారి విఠల్‌రెడ్డి అన్నారు. కుభీర్ మార్కెట్ కమిటీ ఆవరణలో మార్క్‌ఫెడ్ సహకారంతో స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్‌తో కలిసి ప్రారంభించారు.

మక్కలు పండించిన రైతులకు మద్దతు ధర దక్కడం లేదని, దళారులు తక్కువ ధరకు కొంటున్నారని మంత్రి అల్లోల సహకారంతో దృష్టికి తీసు కెళ్లినట్లు తెలిపారు. వెంటనే మక్కల కొనుగోళ్లను చేపట్టాలని వ్యవసాయ మంత్రికి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, ప్రజలతో కలిసి విఠల్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. హనుమాన్‌దీక్షా స్వాములు, రైతులు, నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులతో వేర్వేరుగా పాలాభిషేకాలు చేశారు. మక్కలను కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చిన పలువురు రైతులను సత్కరిం చారు.

# వరికోత మిషనలో చిక్కుకొని యువకుడు దుర్మరణం





పెబ్బేరు, డిసెంబర్ 22(తీన్మార్ న్యూస్): మండల పరిధిలోని జానంపేటకు చెందిన సాయి మరియు నరేష్ అనే ఇద్దరు అన్నదమ్ములు కలిసి వరికోత మిషన్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే శుక్రవారం నాడు చిన్నంబావి మండల పరిధిలోని వెలుగొండ గ్రామానికి చెందిన ఓ రైతు వరి చేను కోయడానికి వచ్చారు. ఈ సందర్భంగా మిషన్ లో సమస్య తలెత్తగా కోతకోసే కట్టర్ భాగం పైకి ఎత్తి దాని క్రింద పనిచేస్తుండగా అకస్మాత్తుగా ప్రమాదవశాత్తు కట్టర్ క్రిందికి పడగా దాని క్రింద ఇరుక్కుపోయి నరేష్ అని వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతి కి గురయ్యారు. మరణించిన వ్యక్తికి గత సంవత్సరమే పెళ్లి జరిగింది. కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# దళారులను నమ్మి మోసపోవద్దు!

ఖానాపూర్ : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఖానాపూర్ అజ్మీరా రేఖానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పీఏసీఎస్‌లో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించారు. ఈ సందర్భం గా మాట్లాడారు. రైతుల సంక్షేమానికి ఎంతగానో కృషిచేస్తున్నారని అన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి పరిశీలించారు.

రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని రేఖానాయక్, అదనపు కలెక్టర్ రాంబాబు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంతో పాటు క్రీడలకు పెద్దపీట వేస్తున్నదన్నారు. క్రీడా శిబిరంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి, జడ్పీటీసీ ఆకుల వెంకాగౌడ్, తహసీల్దార్ రాజమోహన్, మున్సిపల్



కమిషనర్ రత్నాకర్‌రావు, క్యాంప్ ఇన్‌చార్జి పీడీ క్రాంతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుప్పాల శంకర్, పెటా సంఘం అధ్యక్షుడు రమేశ్, పీడీ రవీందర్‌గౌడ్, పీఈటీలు ఇమ్రాన్, రామకృష్ణ, సుమలత, నాయకులు గౌర్రె గంగాధర్, రాజగంగన్న, కావలి సంతోష్, పుప్పాల స్వప్నాగజేందర్, తూం చరణ్, రామిడి మహేశ్ పాల్గొన్నారు. పెంబి, మందపల్లిలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు.

# కర్షకులకు పంట నష్ట పరిహారం అందించాలి: సీపీఎం

కొత్తగూడెం:మిగ్‌జాం తుపాను వల్ల పంట దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ కోరారు. మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన కొత్తగూడెం మంచికంటిభవన్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకేసారి భారీ వర్షాలు కురవడంతో జిల్లాలో చేతికొచ్చిన వేల ఎకరాల్లోని పంటలు దెబ్బతిన్నాయన్నారు. అధికారిక లెక్కల ప్రకారమే సుమారు 13 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. కానీ అంతకన్నా ఎక్కువగానే నష్టం జరిగిందని పోతినేని అన్నారు. బాధిత రైతులను వెంటనే ఆదుకోవాలన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, పుల్లయ్య, జ్యోతి, నర్సారెడ్డి, బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, జిల్లాలో తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, దీనిపై శుక్రవారం నుంచి పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు

# మంచం పడుతున్న ప్రజలు



మచిలీపట్నం :మచిలీపట్నంలోని సుకర్లాబాదకు చెందిన ఓ వ్యక్తి దగ్గు, జలుబుతో జ్వరం బారిన పడటంతో స్థానిక ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకున్నారు. జ్వరం తగ్గి రెండు వారాలైనా జలుబు, దగ్గు, నీరసం తగ్గకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పలు రకాల మందులు వాడినా తగ్గడంలేదని మళ్లీ వైద్యులవద్దకు వెళ్లి చికిత్స తీసుకుంటున్నారు. పెడన మండలంలోని ఓ గ్రామానికి ఒడిశా నుంచి కొంతమంది వ్యవసాయ పనుల నిమిత్తం వచ్చారు. వారిలో ఓ వ్యక్తికి జ్వరం, జలుబు వచ్చి స్థానిక వైద్యులవద్దకు చికిత్స తీసుకున్నాడు. వారం గడిచిపోయినా తగ్గక పోవడంతో అతని కుటుంబసభ్యులు వారి ఊరికి తీసుకెళ్లిపోయారు. వీరే కాదు జిల్లాలో అనేకమంది జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలతో బాధపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా గత మూడునెలలుగా పరిశీలిస్తే జ్వర కేసులు పెరుగుతున్నాయి. ఏటా వర్షాకాలంలో ఎక్కువగా జ్వరాల కేసులు నమోదవుతుంటాయి. ప్రస్తుతం వేసవి సమీపించినా...మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా జ్వరాల కేసులు సాధారణంగా కంటే ఎక్కువగా నమోదవడం ఆందోళన కలిగిస్తుంది. మచిలీపట్నంతోపాటు జిల్లాలోని పలు ప్రధాన పట్టణాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులకు వస్తున్న రోగుల్లో ఎక్కువగా జ్వర పీడితులే ఉంటున్నారని వైద్యులు చెబుతున్నారు. జిల్లా ఆసుపత్రితోపాటు ప్రాంతీయ, సామాజిక ఆసుపత్రులతోపాటు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు వచ్చేవారిలో కూడా ఎక్కువమంది ఈ తరహా బాధితులే ఉండటం గమనార్హం. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు మూడు నెలల్లోపే 4,396 కేసులు నమోదైనట్లు అధికారిక గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రయివేటు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకునేవారితోపాటు ఇళ్లవద్దే ఆర్ఎంపీల వద్ద మందులు వాడుకుంటున్న వారిని కూడా లెక్కిస్తే రెట్టింపు ఉంటుంది. ఇన్ఫ్లూయింజా వ్యాపిస్తుందని హెచ్చరికలు జారీ కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జ్వరం తగ్గినా జలుబు, దగ్గు వారాల తరబడి ఇబ్బంది పెట్టడంతో ఫ్లూ అని అనుమానంతో కొందరు కార్పొరేట్ ఆసుపత్రు లను ఆశ్రయించి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పీహెచ్‌సీల ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని గురిస్తున్నా....వారిలో కూడా ఎక్కువగా జ్వరపీడితులే ఉంటున్నారు. ఏ జ్వరమో తెలియక ప్రయివేటు ల్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా కేంద్రాల నిర్వాహకులు వారినుంచి వివిధ రకాల పరీక్షల పేరుతో అయినకాడికి దండుకుంటున్నారు.

జ్వరాల కేసులు ఎక్కువగా నమోదవుతున్న మాట వాస్తవమే.అవి సాధారణ, వైరల్ జ్వరాలే ఎవరూ ఆందోళన చెందాల్సి అవసరం లేదు. వాతావరణ పరిస్థితులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉండడం కొంతమంది శరీరతత్వాన్ని బట్టి జలుబు, దగ్గు తగ్గడానికి సమయం పడుతోంది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నాం. ఇప్పటివరకు 430మంది జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వారిలో కొంత తీవ్రత ఎక్కువ ఉన్నవారినుంచి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాం. ఎలాంటి ఫ్లూ కేసులు నమోదు కాలేదు. జిల్లా అంతటా జ్వరాలపై అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయిలో ర్యాలీలు, సదస్సులు కూడా నిర్వహిస్తున్నాం.

# పెద్దల అండ ఉన్నవారికే బిల్లులు



అమరావతి:కంకిపాడు మండలం తెన్నేరు సాగునీటి పంపిణీ కాలువ (డీసీ) కింద 2017–18లో జలవనరుల శాఖలో పూడికతీత పనులకు రూ.23 లక్షలు వెచ్చించారు. ఒక గ్రామ పెద్ద కమిటీ తరపున ఈ పనులు చేశారు. ఇంతవరకు ఒక్క రూపాయి బిల్లు రాలేదు. కమిటీ తరఫున చేయడంతో ఆయన వ్యక్తిగతంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించలేక బిల్లులు రాక అప్పుల పాలయ్యారు. ఇదే మండలం ఉప్పులూరు సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో ఒక చిన్న రైతు నీరు–చెట్టు కింద రూ.12 లక్షల విలువైన పనులు చేశారు. ఆయన పరిస్థితి కూడా అంతే. కంకిపాడు డీసీ పరిధిలో ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో మొత్తం రూ.కోటి విలువైన పనులు చేశారు. వీటికి కూడా బిల్లులు రాలేదు.

పెనమలూరు మండలంలో కాలువల పూడికతీత పనులు చేపట్టిన ఓ కాంట్రాక్టరు తమకు బిల్లులు చెల్లించడం లేదని న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో దాదాపు రూ.2.50కోట్లు బిల్లులు మంజూరయ్యాయి. అంతకు ముందు చేసిన గుత్తేదారులకు మాత్రం చెల్లించలేదు. ఇదే నియోజకవర్గంలో ఓ గుత్తేదారు రూ.7.50 కోట్లతో బందరు కాలువ పనులను 2021–22 ఏడాదిలో పూర్తిచేయగా ఇంకా బిల్లులు రాలేదు. జిల్లాలో జలవనరుల శాఖలో రూ.కోట్లలో గుత్తేదారులకు బిల్లులు పేరుకుపోయాయి. నిధుల కొరతే ఇందుకు కారణం. మరోవైపు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన వారికి వెంటనే మంజూరవుతున్నాయి. గుత్తేదారులకు జలవనరుల శాఖ అధికారులు సైతం కోర్టుకు వెళ్లి ఉత్తర్వులు తెస్తే.. వెంటనే ఇస్తామంటూ ఉచిత సలహాలిస్తున్నారు. ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు ఉన్న వారికి మాత్రం వెంటనే అందుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వంలో నిర్వహణ పనులు చేసిన గుత్తేదారులకు చిన్నపాటి కాంట్రాక్టర్లకు బిల్లులు రావడం లేదు. సీరియల్ ప్రకారం అని చెబుతున్నా.. పెద్దల ఆశీస్సులు ఉన్నవారికే వస్తున్నాయి. ఎమ్మెల్యేల సిఫార్సులు కూడా పట్టించుకోవడం లేదు. దీంతో కోర్టుకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. గత ఏడాది జగ్గయ్యపేట మండలంలో కృష్ణా నదిపై వేదాద్రి ఎత్తిపోతల పథకం నిర్మాణం ప్రారంభించారు. బడా గుత్త సంస్థ చేపట్టింది. కొన్ని పనులు చేసిన తర్వాత బిల్లులు సమర్పించగా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. దీంతో కాంట్రాక్టు వదిలేసుకుంది. ఇదే సమయంలో విజయవాడ నగరంలో వరద రక్షణ గోడ నిర్మాణం చేపట్టారు. కడప జిల్లాకు చెందిన ఓ సంస్థ నిర్మాణం చేపట్టింది. రెండో పార్టు నిర్మాణం పూర్తి చేసింది. బిల్లులు అందాయి. మూడో పార్టు కూడా ఆ సంస్థకే వచ్చింది. అధికారులు మాత్రం బిల్లులు చేసినందుకు ముందే కమీషన్లు తీసుకుంటున్నారని ఓ గుత్తేదారు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి నిర్వహణ (ఓఅండ్ఎం) పనులు చేసిన తాము వడ్డీలు చెల్లించలేని దుస్థితిలో ఉన్నామని చిన్న సన్నకారు రైతులు వాపోతున్నారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన నీరు– చెట్టు కింద చేపట్టిన వాటికి ప్రస్తుత ప్రభుత్వం మొత్తం బిల్లులు నిలిపివేసింది. జలవనరుల శాఖలోనే కాకుండా చిన్న నీటిపారుదల శాఖలోనూ చెరువుల పూడిక తీత పనులను నిర్వహించారు. ఇవన్నీ చిన్న సన్నకారు రైతులు నిర్వహించారు. ప్రభుత్వం మారిన తర్వాత ఈ బిల్లులకు కొర్రీలు వేసింది. అన్నింటినీ నిలిపివేసింది. వీటిపై విజిలెన్సు విచారణకు ఆదేశించింది. విచారణ పూర్తయినా.. బిల్లులు మంజూరు చేయకుండా నిలిపివేశారు. దీనిపై తెదేపా నేతలు న్యాయపోరాటం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం రూ.62 కోట్లు చిన్న రైతులకు అందాల్సి ఉంది. కొంతమంది కోర్టుకు వెళ్లగా 70శాతం బిల్లులు అందించాలని ఆదేశాలు అందాయి.

# కర్షకుల ఆశలు ఛిద్రం!



కలిగిరి:జలదంకి మండలం చినక్రాక పరిధిలో రైతు పొన్నగంటి శ్రీనువాసులునాయుడుకు పది ఎకరాల నిమ్మ తోట ఉంది. ఇటీవల వీచిన సుడిగాలుల బీభత్సంతో తోటలోని 800 నిమ్మచెట్లలో 650 చెట్లు దెబ్బతి న్నాయి. ప్రస్తుతం కాపు దశలో ఉన్నాయి. ఏటా రూ.15 లక్షలకు పైగా ఆదాయం వచ్చే తరుణంలో చెట్లు పూర్తిగా వాలిపోయాయన్నారు. తొమ్మిదేళ్లుగా కంటికి రెప్పలా చూసుకున్నామని ఆదాయం అర్జించే సమయంలో ఈ పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు ఉద్యాన రైతులకు అపార నష్టాన్ని తెచ్చాయి. కావలి, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో భారీగా నష్టం వాటిల్లింది. ఉద్యాన పంటలు ఎక్కువగా దెబ్బతిన్నాయి. నిమ్మ, మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. మామిడికి మంచి ధర పలుకుతుందని ఆశించిన రైతుల ఆశలు ఛిద్రమయ్యాయి. నిమ్మ, మామిడి చెట్లు వేళ్లతో సహా పెకిలించుకొని వాలిపోవడంతో ఆ చెట్లు బతకడం కష్టమేనని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు మాత్రం వంగిన చెట్లకు తీగలు, తాళ్లతో కట్టి నిటారుగా లేపుతున్నారు. చాలా చోట్ల విరిగిన, పాడైన తోటలు నష్టాలకిందకు రావని అధికారులు చెబుతున్నారని అన్నదాతలు వాపోతున్నారు. ఉద్యానశాఖ అధికారులు నష్టాలపై ప్రాథమికంగా నివేదికలు రూపొందిస్తున్నారు. కలిగిరి మండలంలోని కుమ్మరకొండూరు, శిద్ధనకొండూరు, పరికోట, పెదకొండూరు, పడమరగుడ్లదొన, జలదంకి మండలం లోని చినక్రాక, అన్నవరం తదితర ప్రాంతాల్లో నష్టాలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ నష్టాలను ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. గాలుల ప్రభావంతో ఉద్యాన రైతులకు రూ.కోట్లలో నష్టం వాటిల్లింది. 10 నుంచి 15 ఏళ్లు ఒక నిమ్మ చెట్టును పెంచాలంటే రూ.20వేలకు పైగా ఖర్చవుతోంది. ఉదయగిరి డివిజన్ పరిధిలో వేల ఎకరాల్లో ఉద్యాన తోటలున్నాయి. నష్టాలను వాస్తవంగా పరిగణనలోకి తీసుకుంటే కోట్ల రూపాయల్లో ఉంది. జలదంకి మండలం చినక్రాక దగ్గర బీఎమ్మార్ గార్డెన్స్‌లోని 60 ఎకరాల నిమ్మతోటలో సుమారు మూడు వేల నిమ్మ చెట్లకు కాపు రాలిపోయింది. సుమారు రూ.3 కోట్ల నష్టం వాటిల్లింది. ఉద్యాన తోటలు ఎక్కువగా ఒక రైతు 10 ఎకరాల వరకు సాగుచేశారు. అధికారులు మాత్రం ఐదెకరాలకే నష్టపరిహారం పరిగణనలోకి తీసుకుంటామని చెబుతున్నారు. తోటల్లో ఎంత నష్టం జరిగినా హెక్టారుకు రూ.20వేలు ఇస్తే కనీసం తోట శుభ్రం చేసుకునేందుకు కూడా సరిపోవని అన్నదాతలు వాపోతున్నారు.

# విలీన ప్రాంతాల్లో పౌర సేవలకు అవస్థలు



నరసరావుపేట :జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో పౌర సేవలు విస్తరణకు నోచుకోలేదు. పురపాలక సంఘాన్ని విస్తరించినా ప్రజలు మాత్రం పనులు కాక అవస్థలు పడుతున్నారు. 2020 నాటి ప్రభుత్వ ఆదేశాలతో నరసరావుపేట పూర్వ రెవెన్యూ పరిధిలోకి పురపాలక సంఘాన్ని విస్తరించారు. అందుకు అనుగుణంగా చుట్టూ ఉన్న ఐదు పంచాయతీల పర్యవేక్షణలోని ప్రాంతాలను పట్టణంలోకి విలీనం చేశారు. దీంతో 7.62 చ.కి.మీ నుంచి 14.98 చ.కి.మీ పరిధిలో మొత్తం 3,701.58 ఎకరాలకు పట్టణం విస్తరించింది. జనాభా 1,17,489 నుంచి సుమారు 1.35 లక్షలకు చేరింది. వీరందరికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన, పౌరసేవలు అందించాల్సిన బాధ్యత పురపాలక సంఘానిదే. విలీన ప్రాంతాల్లో పౌరులకు అవసరమైన సేవలు విస్తరించడంలో పాలకులు ఆసక్తి చూపడం లేదు. గ్రామ సచివాలయం పరిధిలోని సేవలను వార్డు సచివాలయాల్లోకి చేర్చలేదు. దీంతో ఆయా ప్రాంతాల వాసులు ఇంటి పన్ను, భవన నిర్మాణ అనుమతులు, సంక్షేమ పథకాలు, జనన, మరణ, ఆదాయం, కులం, ఇతర ధ్రువపత్రాలు పొందడానికి ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ, పురపాలక అధికారుల మధ్య సమన్వయ లోపంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. విలీన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో లేవు. గతంలో పంచాయతీలు ఏర్పాటు చేసిన రహదారులు, అరకొర రక్షిత కుళాయిలు మినహా మిగతా సౌకర్యాలు అంతంత మాత్రమే. అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. సీసీ కాలువలు, భూగర్భ మురుగు పారుదల వ్యవస్థను అభివృద్ధి పరచాల్సిన అవసరముంది. వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. ఎస్ఆర్‌కేటీ కాలనీ వాసులు ప్రతి రోజు తాగు నీరు డ్రమ్ము రూ.20కు ట్యాంకర్ల వద్ద కొనుగోలు చేస్తున్నారు. కాలనీలో ఇంటింటికి కుళాయిలు లేవు. ఇక్కడ రోడ్లు, మురుగు కాలువల వ్యవస్థ లేదు. పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా తయారైంది. బాలయ్యనగర్‌లోనూ మురుగు కాలువలు, రోడ్లు నిర్మించాల్సి ఉంది. శివారు ప్రాంతాల్లో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. వీటిపై అధికారులు, పాలకులు ప్రత్యేక దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పేదల ఇళ్ల కూల్చివేత దుర్మార్గం'



నందిగామ:ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో రెవెన్యూ అధికారులు పేదల ఇళ్లను కూల్చి వేయడంపై మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగాలపాడు గ్రామంలో రెవెన్యూ అధికారులు కూల్చి వేసిన తొమ్మిది ఇళ్లను పరిశీలించి బాధితులను ఓదార్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇళ్లు నిర్మించారంటూ ఈ నెల 25న వీఆర్వో వెలగా శ్రీను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చి వేయించారని చెప్పారు. ఇళ్లు కూల్చి వేయడంతో బాధితులు సత్రంలో తలదాచుకోవాల్సి వచ్చిందన్నారు. వైకాపా నాయకులే ఇళ్లు నిర్మించుకోమనిచెప్పి మళ్లీ వారే అధికారులను పంపి కూల్చి వేయించారని ఆరోపించారు. వృద్ధ దంపతులు గూడు కోల్పోయి సత్రంలో ఉంటున్నారని, మహిళ కాళ్ల మీద పడినా వీఆర్వో వినలేదన్నారు. వైకాపా నాయకులకు వీఆర్వో తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వైకాపా నాయకుడు బొల్లినేని శ్రీనివాసరావు మేనకోడలికి 1.33 ఎకరాలను దొంగ సర్వే నంబర్లు వేసి వీఆర్వో ధారాదత్తం చేశారని ఆరోపించారు. బాధితులు ఇళ్ల స్థలాల పత్రాలు ఉన్నాయని, ధాన్యం ఉన్నాయని చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. ఉన్నతాధికారులు దీనిపై వెంటనే విచారణ చేసి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, నాయకులు ఉమ్మనేని విక్రం, వడ్లమూడి పెద్దశ్రీను, చిన్నశ్రీను, ఉప్పు వెంకటేశ్వర్లు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. లింగాలపాడులో అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇళ్లు కూల్చి వేయడంపై న్యాయ పోరాటం చేస్తామని తెలుగు రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జైభీమ్ శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని బాధితులను పరామర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ బినామీ బొల్లినేని శ్రీను కళ్లల్లో ఆనందం కోసం బీసీల ఇళ్లను కూల్చారని ఆరోపించారు.

# ఆగని గంజాయి అక్రమ రవాణా



మార్టూరు,:కోల్‌కతా – చెన్నై 16వ నెంబరు జాతీయ రహదారి గంజాయి అక్రమ తరలింపునకు రాజమార్గమైంది. ఈ దారిలో తరచూ దొరుకుతున్న సరకే ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈవారం రోజుల్లో మార్టూరు మండలం బొల్లాపల్లి హైవే టోల్ ప్లాజా వద్ద పెద్దఎత్తున గంజాయి పట్టుబడింది. మార్టూరు పోలీసులు రూ.లక్షలు విలువచేసే సరకును స్వాధీనం చేసుకొని, వాహనాలను సీజ్ చేశారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు మత్తు వ్యాపారులు కొందరి సహకారంతో ఈదందా నిరాఘంటంగా సాగిస్తున్నారు. కార్మికులు, యువత లక్ష్యంగా మత్తు పదార్థాలను యథేచ్ఛగా అమ్మకాలు చేస్తున్నారు. బస్సులు, ఖరీదైన వాహనాల్లో నిఘా విభాగాల కన్నుగప్పి గంజాయిని తరలించటం పరిపాటిగా మారింది. కొన్ని నెలల క్రితం రూ.6 లక్షల విలువచేసే గంజాయి, రెండు కార్లు, అయిదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. యద్దనపూడి పోలీసులకు రూ.10 లక్షల విలువచేసే గంజాయి చిక్కింది. కేరళ రాష్ట్రానికి చెందిన ఎనిమిది మందిని అరెస్టు చేశారు. మరోమారు ఓ వాహనం పైభాగంలో ప్రత్యేకంగా అరను తయారుచేసి, ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి రవాణా చేస్తూ మార్టూరు పోలీసులకు చిక్కటం ఇప్పటికి మరువకున్నారు. సుమారు 564 కిలోల గంజాయిని లారీలో కొబ్బరి పీచు కింద ఉంచి ఇద్దరు వ్యక్తులు తరలిస్తూ పట్టుబడ్డారు. దీని విలువ రూ.24 లక్షలు. బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద 28 కిలోల గంజాయి తరలిస్తూ అయిదుగురు చిక్కగా వీరిలో ఇద్దరు మహిళలు కావటం గమనార్హం. టోల్‌ప్లాజా వద్దే భారీ ఎత్తున 70 కిలోల గంజాయిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిఘావేసి పట్టుకోగా, ఒక మహిళ, 8 మంది పురుషులు ఇందులో నిందితులు. రెండు బస్సుల్లో సాధారణ ప్రయాణికుల్లా ప్రయాణిస్తూ తనిఖీల్లో పట్టుబడిన అంశం ఇప్పటికీ గుర్తుండిపోతోంది. వీరిలో ఒకరు తమిళనాడు, అయిదుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన గ్రానైట్ కార్మికులు, ముగ్గురు నెల్లూరు జిల్లా కందుకూరు వాసులు ఉన్నారు. 12 కిలోల గంజాయిని బస్సులో తరలిస్తుండగా నలుగురిపై కేసు నమోదు చేశారు. వీరిలో ముగ్గురు బెంగళూరుకు చెందినవారే. కోనంకి సమీపంలోని హోటల్ వద్ద తమిళనాడు ముఠాకు చెందిన వ్యక్తులను, వాహనాన్ని, 164 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయటం జిల్లాలోనే సంచలనంగా మారింది. గ్రానైట్ పరిశ్రమకు కేంద్రమైన మార్టూరు, యద్దనపూడి, చిలకలూరిపేట, బల్లికురవ, సంతమాగులూరు, చీమకుర్తి, మద్దిపాడు మండలాల్లో గంజాయి విక్రయించేవారు అధికమయ్యారు. వందల్లో విలువచేసే చిన్నపాటి పొట్లాలను వేలల్లో అమ్మి కుబేరులుగా మారుతున్నారు. మార్టూరు, యద్దనపూడి, మార్కాపురం, చీరాల, ఒంగోలు, కందుకూరు, నరసరావుపేట ప్రాంతాల్లోనూ గంజాయి అమ్మకాలు విస్తారంగా సాగుతున్నాయి. విశాఖ ఏజెన్సీ నుంచే నవ్యాంధ్ర మీదుగా మనతోపాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు ఆయా వ్యాపారులు గంజాయి తరలిస్తున్నారు.

# కేంద్రం వంచన.. రాష్ట్రం భరోసా



కరీంనగర్ : ఉపాధి హామీ పథకానికి ఒకవైపు కేంద్రం నిధుల్లో ఏటా కోత విధిస్తూ వస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అధిక నిధులు కేటాయించి నిరుపేదలకు భరోసానిస్తున్నది. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలకు ధైర్యం కల్పిస్తున్నది. గతేడాదితో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో 248 కోట్లు అదనంగా ప్రకటించడం అందుకు నిదర్శనంగా కనిపిస్తున్నది. దీంతో కూలీల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. ఇక నిరంతరాయంగా పనులు కొనసాగనున్నాయనే ధీమా కనిపిస్తున్నది. ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు పెంచాలంటూ నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నా కేంద్రం మాత్రం తగ్గిస్తూ వస్తున్నది. పైగా, ప్రస్తుతం కొనసాగుతున్న పనులపైనా ఆంక్షలు విధిస్తూ, నిధుల విడుదలకు అనేక కొర్రీలు పెడుతున్నది. గతేడాది దేశవ్యాప్తంగా 86 వేల కోట్లు కేటాయిస్తే, రాష్ట్రానికి 2,498 కోట్లు ఇచ్చింది. ఈ సారి కేంద్ర బడ్జెట్‌లో భారీగా కోత పెట్టి కేవలం 60 వేల కోట్లకే పరిమితం చేసింది. ఈ లెక్కన రాష్ట్రానికి 1700 కోట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉన్నది. దీనిని బట్టి చూస్తే గతేడాది కంటే సుమారు 800 కోట్లు కోత పడనున్నది. ఈక్రమంలో ఉపాధి పనులపై కూలీలు పెట్టుకున్న ఆశలు వదులుకుంటున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 1,648 కోట్లు కేటాయించింది. గత బడ్జెట్‌లో 1,400 కోట్లు కాగా, కంద్రం మాత్రం తగ్గిస్తూ వస్తున్నది. పైగా, ప్రస్తుతం కొనసాగుతున్న పనులపైనా ఆంక్షలు విధిస్తూ, నిధుల విడుదలకు అనేక కొర్రీలు పెడుతున్నది. గతేడాది దేశవ్యాప్తంగా 86 వేల కోట్లు కేటాయిస్తే, రాష్ట్రానికి 2,498 కోట్లు ఇచ్చింది.

# బండి కనిపిస్తే మాయం



1 పాలకొల్లు,: ద్విచక్ర వాహనాలకు సంబంధించిన విడిభాగాలతో ఏటా రూ.కోట్లలో వ్యాపారం జరుగుతుంది. పాలకొల్లు, పెనుగొండ ప్రాంతాల్లో పదుల సంఖ్యలో పాత వాహనాలు, విడిభాగాల దుకాణాలు వెలిశాయి. అడగాలేగాని ఇక్కడ లభించని విడి భాగాలు ఉండవంటే అతిశయోక్తిలేదు. టైర్లు, రిమ్ములు, సైలెన్సర్లు, అవసరమైతే ఇంజిన్లతో సహా కావాల్సిన విడిభాగాలు వేటికవే అందుబాటులో ఉంటాయి. వారం నుంచి ప్రతి పది రోజులకో లారీ విడిభాగాలతో విజయవాడ, విశాఖపట్టణం వంటి నగరాలకు తరలిపోతున్నాయని పరిశీలనలో తేలింది. ఒక్క పెనుగొండ మండలంలోనే విడిభాగాలు, పాత ద్విచక్ర వాహనాల కొనుగోలు, విక్రయాలు జరిపే దుకాణాలు పదికి పైగా ఉన్నాయంటే నమ్మక తప్పదు. ఏదైనా కావాలని లోపలకు చూడటానికి వెళ్దామన్నా గేటు దాటనివ్వని పరిస్థితి ఆయా దుకాణాల దగ్గర నెలకొంది. అదేమంటే లోపలకు వెళ్లడానికి అనుమతి ఉండదని ఏం కావాలో చెబితే తీసుకొస్తామని అక్కడి సిబ్బంది సమాధానం ఇస్తుంటారు. ద్విచక్ర వాహనాల చోరీ జరిగినప్పుడు వాటిని ఛేదించే అవకాశం తక్కువగా ఉండటంతో కొన్ని పోలీసు స్టేషన్లలో కేసు నమోదు చేయడానికి కూడా జాప్యం చేస్తుండటం గమనార్హం.

# ఎండుమిర్చి రైతుకు ధరాఘాతం

బొమ్మనహాళ్ :అన్నదాతలు ఆరుగాలం చెమటోడ్చి పండించిన ఎండు మిర్చిని అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి అన్న చందంగా తయారైంది. స్థానికంగా మార్కెట్ వసతి లేకపోవడం.. దళారులు నిర్ణయించిన ధరకు అమ్మలేక సతమతం అవుతున్నారు. నాలుగు డబ్బులు మిగులుతాయనే ఆశతో వాహనాల్లో దిగుబడులను కర్ణాటక మార్కెట్లకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా ముగ్గురు రైతులు మిర్చిని కర్ణాటక మార్కెట్‌కు తరలిస్తుండగా ప్రమాదం చోటుచేసుకొని ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబాలు రోడ్డున పడిన దయనీయమిది. జిలాల్లోని రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని బొమ్మనహాళ్, కణేకల్లు, విడపనకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో హెచ్చెల్సీ, హంద్రీనీవా కాలువ కింద రైతులు 10 వేల ఎకరాల్లో ఎండుమిరప సాగు చేస్తున్నారు. ఎకరాకు 10 క్వింటాళ్ల నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ప్రస్తుతం కోతలు జోరుగా సాగుతున్నాయి. మరో 10 రోజుల్లో లక్ష నుంచి 1.5 లక్షల క్వింటాళ్ల మిరప పంట రైతుల ఇళ్లకు చేరనుంది. విస్తారంగా మిరప పండినా.. ప్రభుత్వం స్థానికంగా మార్కెట్ వసతి కల్పించలేదు. ఇక్కడి రైతులు దిగుబడు లను అమ్ముకోవాలంటే గుంటూరు, కర్ణాటకలోని బ్యాడిగి, హుబ్బళ్లి, గదగ మార్కెట్లకు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడి నుంచి బ్యాడిగి మార్కెట్‌కు 30 కిలోల బస్తాను తరలించేందుకు బాడుగ రూ.120 అవుతుంది. రైతుల అమాయకత్వాన్ని దళారులు ఆసరాగా చేసుకుంటున్నారు. స్థానికంగా క్వింటా రూ.23 వేలలోపే ధర నిర్ణయించారు. తేజా రకం క్వింటా రూ.23 వేలు, 273 రకం మిరప క్వింటా రూ.20,500, 5531 రకం క్వింటా రూ.24 వేలు వరకు ధర నిర్ణయించారు. కర్ణాటకలోని బ్యాడిగి మార్కెట్‌లో క్వింటా రూ.29వేల నుంచి రూ.30 వేల వరకు పలుకుతున్నట్లు రైతులు తెలిపారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయోత్పత్తులను కొంటామని చెప్పడం వాగ్దానాలకే పరిమితమైందని అన్నదాతలు వాపోతున్నారు.



## ఇంకుడు గుంతనూ వదల్లేదు..



కదిరి: ప్రభుత్వభూమి కనిపిస్తే చాలు కలిపేసుకుంటున్నారు. ప్రభుత్వభూమిని యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నా సంబంధిత యంత్రాంగం కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. భూగర్భ జలాలను పెంచే క్రమంలో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన చెక్‌డ్యామ్‌లు, ఇంకుడు గుంతలనూ ఆక్రమిస్తున్నా రెవెన్యూ అధికారులు మొద్దునిద్రలో ఉన్నారు. నల్లచెరువు మండలం అల్లుగుండు రెవెన్యూ పొలంలోని సర్వేనంబరు 556లోని ప్రభుత్వం భూమిని గతంలో కొందరు రైతులకు పట్టాలు ఇచ్చారు. ఆ తరువాత అవి భూములు చేతులు మారాయి. సర్వేనంబరు 556లో 6 లెటర్లుగా విభజించి పట్టాలు పంపిణీ చేశారు. 3, 4, లెటర్లలో రెండెకరాలకుపైగా ప్రభుత్వ భూమి ఉంది. ఇటీవల భూమిని కొనుగోలు చేసిన వారు ఆనుకుని ఉన్న వంకను ఆక్రమించుకునేశారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఇప్పటికే వందల ఎకరాల కొండలను ఆక్రమించుకుని కంచె ఏర్పాటుచేసుకున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్నారు. కదిరి– మల్లయ్యగారిపల్లికి వెళ్లే రోడ్డుకు ఆనుకుని ఉన్న వంక దాదాపు ఒకటిన్నర కిలోమీటరు వ్యాపించి ఉంది. కారెడ్డిపల్లి, మల్లయ్యగారిపల్లి, కొత్తపల్లి వైపునుంచి వచ్చే వర్షపునీరు వంక ద్వారా ప్రవహించి సమీపంలోని ఇందుకూరిపల్లి వాగులో కలుస్తుంది. గతంలో ఈవంకపై చెక్‌డ్యామ్ నిర్మించి, ఇంకుడు గుంతలను తవ్వారు.

## పేదల బియ్యం పక్కదారి

శృంగవరపుకోట :స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఓ వ్యక్తికి చెందిన గోదాం, ఇంటి వద్ద చేసిన తనిఖీల్లో ఇవన్నీ బయటపడ్డాయి. – ఈనెల 16న బొండపల్లి మండలం బోడసింగిపేట వద్ద బియ్యం లోడుతో వస్తున్న వాహనాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. ఆ బియ్యాన్ని పార్వతీపురం మన్యం జిల్లా నుంచి కాకినాడకు తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఆ వాహనాన్ని తనిఖీ చేశారు. – ఈనెల 3న శృంగవరపుకోట మండల కేంద్రంలో పౌరసరఫరాల చౌక ధరల దుకాణాలను విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీ చేశారు. ఓ దుకాణంలో 6,472 కేజీల బియ్యం, 25 కేజీల పంచదారతో పాటు రేషన్ సరుకుల వాహనంలో 2కేజీల కందిపప్పు తేడా కనిపించింది. మరో దుకాణంలో 601 కేజీ బియ్యం, 24.5 కేజీల పంచదార కనిపించలేదు.



# డీజిల్ మాయాజాలం..?

కాకినాడ: కాకినాడ కార్పొరేషన్‌లో డీజిల్ బిల్లులు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పారిశుద్ధ్య విభాగంలో వినియోగిస్తున్న వాహనాలకు నెలవారీ బిల్లులు అధికంగా చూపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నెలకు రూ.10 లక్షల వరకు అదనంగా సమర్పిస్తున్నట్లు అధికారులు ఆలస్యంగా గుర్తించారు. ప్రతీ నెలా ఆయా వాహనాలకు రూ.20 లక్షల వరకు ఇంధనం ఖర్చవుతుండగా రూ.30 లక్షల వరకు బిల్లులు పెట్టినట్లు తెలుస్తోంది. గతంలో ఐఏఎస్ అధికారి కమిషనర్‌గా ఉండగా నెలకు రూ.20 లక్షల వరకు డీజిల్ ఖర్చులు చూపేవారు. గత ఏప్రిల్‌లో ఆయన బదిలీపై వెళ్లడంతో అప్పటి నుంచి నెలకు రూ.30 లక్షల చొప్పున బిల్లులు సమర్పిస్తున్నారు. ఈ వ్యవహారాన్ని పద్దుల విభాగం అధికారులు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. గత పది నెలల కాలంలో సమర్పించిన బిల్లులపై విచారణకు ఆయన ఆదేశించారు. వాహనాల లాగ్‌బుక్‌లు, బిల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. పారిశుద్ధ్య విభాగంలోని ప్రతీ వాహనం రోజూ ఎన్ని కిలోమీటర్ల దూరం తిరిగింది.. ఎంత డీజిల్ ఖర్చయ్యింది.. ఆయా వాహనాలకు ఇంధనం సరఫరా చేస్తున్న బంకులో నమోదుచేసిన వివరాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఉత్తర్వులు జారీచేశారు. ఈ 10 నెలల కాలంలో దాదాపు రూ.కోటి వరకు అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. కార్పొరేషన్ వాహనాలను ఏడాది కాలంలో ఏ అధికారి పర్యవేక్షించారు, ప్రతీ నెలా ఎంతెంత బిల్లులు సమర్పించారనే విషయాలపై విచారణ చేపట్టారు. నగరంలో ఇంటింటా చెత్త సేకరణకు 108 హూపర్ టిప్పర్ వాహనాలను ప్రస్తుతం వినియోగిస్తున్నారు. వీటి నిర్వహణను ప్రైవేటు సంస్థకు అప్పగించారు. ఇవి కాకుండా పారిశుద్ధ్య విభాగంలో వినియోగిస్తున్న సొంత వాహనాలు, ట్రాక్టర్లు, కాంపెక్టర్లు, జేసీబీలు, ఇతర వాహనాలకు వినియోగించిన ఇంధన బిల్లులపై మళ్లీ విచారణ చేపట్టనున్నారు. ఇప్పటికే రూ.కోటి వరకు బిల్లులు సీఎఫ్ఎంఎస్‌లో పెండింగ్‌లో ఉండగా వీటిని మంజూరు చేసేలోగా కార్పొరేషన్ పద్దుల విభాగానికి సమర్పించిన బిల్లులపై శల్య శోధన చేయనున్నారు. కార్పొరేషన్‌లో వాహనాలకు వినియోగిస్తున్న డీజిల్,



పెట్రోల్‌పై థర్డ్ పార్టీతో విచారణ చేయిస్తే అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. కార్పొరేషన్‌కు సొంతంగా 52 వాహనాలున్నాయి. వీటిలో 18 ట్రాక్టర్లు, 15 కాంపెక్టర్లు, నాలుగు టిప్పర్లు, ఒక జేసీబీ, ఒక బుల్, ఒక బ్లేడ్ తదితర వాహనాలను నగరంలోని 14 సర్కిళ్ల పరిధిలో వాడుతున్నారు. ఆయా వాహనాలకు స్థానికంగా ఓ పెట్రోల్ బంకు నుంచి ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఏ వాహనం ఎక్కడ పనిచేసింది.. ఎన్ని కిలోమీటర్లు తిరిగింది, ఎన్ని లీటర్ల డీజల్ ఖర్చయిందనే వివరాలను లాగ్‌బుక్‌లో రోజూ నమోదు చేస్తారు. దీని ఆధారంగానే ప్రతీ నెలా బిల్లులు సమర్పిస్తారు. ఈ విభాగాన్ని శానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షిస్తారు. ఏడాది కాలంలో ఇద్దరు పనిచేశారు. నగర పరిధిలోని వినియోగించే వాహనాలకు జీపీఎస్ పరికరాలు అమర్చారు. వెహికల్ ట్రాకింగ్ సిస్టం అమలు చేస్తున్నారు. దీన్ని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)కి అనుసంధానం చేశారు. గతేదాడి మార్చి నుంచి ఇది పనిచేయడంలేదు. నిర్వహణ సంస్థ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. అప్పటి నుంచి కార్పొరేషన్ సొంత వాహనాలకు జీపీఎస్ పరికరాలున్నా అవెక్కడున్నానే పరిశీలన ప్రక్రియ నిలిచిపోయింది. ఈ కారణంగా గతేడాది మార్చి నుంచి ఇష్టారాజంగా బిల్లులు పెట్టినట్లు తెలుస్తోంది. ఐసీసీసీ మనుగడలో లేకపోవడం అక్రమాలకు తావిచ్చినట్లయింది.

# పనులు సరే... పైసల సంగతేంటి!

దశలవారీగా అధికారుల ఛాంబర్లు, సమావేశ మందిరాలు ఆధునిక హంగులతో తీర్చిదిద్దడంతోపాటు ఇతర మౌలిక సదుపాయాలు కొంతమేర సమకూర్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు మాత్రం పూర్తిస్థాయిలో చెల్లించలేదు. నెలలు గడుస్తున్నా చేసిన పనులకు సంబంధించి రూ.కోటికి పైగా బిల్లులు బకాయి ఉండటంతో గుత్తేదారులు గగ్గోలు పెడుతున్నారు. కలెక్టరేట్‌లో మౌలిక సదుపాయాలు, ఆధునిక వసతుల కల్పనకు ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏడెనిమిది నెలల కిందట గుత్తేదారులకు వివిధ పనులు అప్పగించారు. న్యాక్ భవనం పైఅంతస్తులో కలెక్టర్, జేసీ, డీఆర్వో ఛాంబర్‌లతోపాటు వీసీ సమావేశ మందిరం, పరిపాలన, ఎస్టాబ్లిష్‌మెంట్, కోఆర్డినేషన్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, మెజిస్ట్రీరియల్ విభాగాలు, రికార్డు రూమ్ తదితర సెక్షన్లు కొనసాగుతున్నాయి. ఇదే అంతస్తులో జిల్లా అర్థగణాంకాధికారి (సీపీవో), వ్యవసాయ, హౌసింగ్, సివిల్ సప్లయి, సర్వే భూ రికార్డులు, వికాస, పౌరసరఫరాల సంస్థ డీఎం కార్యాలయం కొనసాగుతుండగా గ్రౌండ్ ఫ్లోర్‌లో మరో రెండు హాళ్లను కలెక్టరేట్‌కు వినియోగిస్తున్నారు. దీనిలో ఒకదానిని స్పందన, మరో దానిని స్పందన అర్జీల ఆన్‌లైన్ ప్రక్రియ నిర్వహణకు కేటాయించారు. కలెక్టరేట్‌లోని ఆయా విభాగాలు, వివిధ శాఖల కార్యాలయాలు, సమావేశ మందిరాల్లో



ఆధునిక సౌకర్యాలు కల్పించారు. దీనికోసం ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల పర్యవేక్షణలో గుత్తేదారులకు పనులు అప్పగించి చేయించారు. ఆయా విభాగాల్లో, శాఖల కార్యాలయాల్లో ఫర్నిచర్, ర్యాక్‌ల ఏర్పాటు, ఛాంబర్లు, సమావేశ మందిరాల ఆధునికీకరణ తదితర పనులకు సంబంధించి రూ.86 లక్షల వరకు బిల్లులు నెలలుగా పెండింగ్ ఉండిపోయినట్లు గుత్తేదారులు చెబుతున్నారు. ఆర్థిక సంవత్సరం కూడా ముగియనుందని, ఇప్పట్లో తమకు రావాల్సిన బిల్లులు ఇస్తారో లేదో కూడా తెలియడంలేదని ఆందోళన చెందుతున్నారు.

# నిధులు అందక.. పనులు సాగక



కుప్పం :పురపాలక సంఘంగా ఏర్పాటైంది.. ఎన్నికలు పూర్తై.. అధికార పార్టీ ఛైర్మన్ గిరి సాధించుకుంది.. ఎన్నికల సమయంలో పురపాలక సంఘ పరిధిలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా మురుగునీటి కాలువల నిర్మాణానికి వార్డుల పరిధిలో నెలల క్రితం గుంతలు తవ్వారు.. వాకింగ్ ట్రాక్ నిర్మించేందుకు పనులు చేపట్టి అర్ధాంతరంగా వదిలేశారు. ఇలా రూ.66 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభమై నిధులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారులు పనులు నిలిపేశారు. ఏ వార్డు చూసినా పురోగతి కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. పట్టణం రామచంద్రారోడ్డు నుంచి ప్రధాన రహదారి నేతాజీ రోడ్డుకు అనుసంధానంగా రూ.2 కోట్ల వ్యయంతో వాకింగ్ ట్రాక్ నిర్మించేందుకు పురపాలక సంఘ పాలకవర్గం, అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా మనస్పర్థలు రావడంతో నిర్మాణ పనులను అర్ధాంతరంగా నిలిపేశారు. ఇలా ఓ వైపు జరిగిన అభివృద్ధికి నిధులు మంజూరు కాక.. కొత్త పనులు ముందుకు సాగక నిధుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుప్పం పురపాలక సంఘ పరిధిలోని 25 వార్డుల్లో తొమ్మిది వార్డులు మినహా మిగిలిన 16 వార్డుల్లో మురుగునీటి కాలువల నిర్మాణం ప్రారంభించారు. వార్డుల్లో చేసిన పనులకు సంబంధించి బిల్లులు అందకపోవడంతో మిగిలిన వార్డుల్లో మురుగునీటి కాలువల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నారు. దీంతో నెలల క్రితం తవ్విన గుంతలపైనే భయం భయంగా రాకపోకలు సాగిస్తున్నట్లు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఎన్టీఆర్ కాలనీ, చీగలపల్లె, షికారీ కాలనీ, జయప్రకాష్ రోడ్డు, మోడల్ కాలనీ తదితర ప్రాంతాలలో పనులు అర్ధాంతరంగా ఆగి దర్శనమిస్తున్నాయి. నాలుగు నెలల క్రితం మురుగునీటి కాలువ నిర్మాణానికి తీసిన గుంతలపై బండలు పరుచుకొని రాకపోకలు సాగించాల్సి పరిస్థితి దాపురించిందని పురపాలక ప్రజలు వాపోతున్నారు. చీగలపల్లెలోని వీధుల్లో మురుగునీటి కాలువ గుంత నిండి ప్రమాదకరంగా మారింది. వార్డుల పరిధిలో ఇప్పటి వరకు రూ.12 కోట్ల వరకు అభివృద్ధి పనులు జరిగాయి. పలువార్డుల్లో 80 శాతం పనులు పూర్తి కావడంతో వాటికి సంబంధించిన రూ.12 కోట్ల బిల్లుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. పలుచోట్ల కూలీలు లభించకపోవడంతో నిర్మాణాలు నిలిచాయి. వాటిని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

# గ్రామీణ రోడ్ల దుస్థితి.. వాహనదారులకు తప్పని ఇబ్బందులు

శాంతిపురం:మండల వ్యాప్తంగా గ్రామీణ మార్గాలతోపాటు అంతరాష్ట్ర రహదారులు దుస్థితికి చేరుకొంటున్నాయి. దాదాపు రెండు దశాబ్దాల కిందట నిర్మించిన బీటీ రోడ్లు గడచిన ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోలేదు. కంకర తేలి.. మట్టి రోడ్లుగా మారడంతో.. వాహనాల రాకపోకల సందర్భంలో విపరీతమైన దుమ్ము రేగడంతో తీవ్ర అసౌకర్యం ఎదురవుతోందని జనం వాపోతున్నారు. ఏటా వర్షాకాలంలో దెబ్బతింటున్న రోడ్ల మరమ్మతులకు నిధుల కొరత ప్రధాన అవరోధంగా మారింది. గ్రామీణ మార్గాల్లోనూ భారీ వాహనాల రాకపోకల తీవ్రతకు రోడ్లు అధ్వాన స్థితికి చేరుకొంటున్నాయి. గ్రానైట్, కంకర, ఇసుక, మట్టి తరలింపు టిప్పర్ల వల్ల రోడ్ల అంచులు పాడైపోతున్నాయి. గడచిన నాలుగేళ్లుగా రోడ్ల అభివృద్ధికి నిధుల కేటాయింపు లేనందున.. కనీస మరమ్మతులకు అవరోధం ఏర్పడినట్లు స్పష్టమవుతోంది. శాంతిపురం మండల కేంద్రం నుంచి కేజీఎఫ్ వెళ్లే మార్గాల్లో పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. చెంగుబళ్ల, బెండనకుప్పం, గొల్లపల్లె, 121– పెద్దూరు తదితర చోట్ల బీటీ రోడ్డు దెబ్బతింది. చెంగుబళ్ల వద్ద నాలుగేళ్ల కిందట హంద్రీ– నీవా కాలువ తవ్వకం కోసం రోడ్డును తవ్వేశారు. బీటీ నిర్మాణం చేపట్టకపోవడంతో.. మట్టి రోడ్డుపై విపరీతమైన దుమ్ము వల్ల అసౌకర్యం ఎదురవుతోందని వాహనదారులు వాపోతున్నారు. కుప్పం– పలమనేరు జాతీయ రహదారి నుంచి ఎంకేపురం, చిన్నగాండ్లపల్లె బీటీ రోడ్డు, సొన్నేగానిపల్లె మీదుగా దండికుప్పం వరకు రహదారిలో విప రీతమైన గుంతలు ఏర్పడటంతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. గెసికపల్లె కూడలి నుంచి కర్ణాటక సరిహద్దు వరకు బీటీ రోడ్డు దుస్థితికి చేరుకొంది. పెద్దూరు నుంచి ముద్దనపల్లె మీదుగా గుడుపల్లె మండలంలోని దాసమానిపల్లె క్రాసు వరకు బీటీ రహదారి కంకర తేలి ముళ్లబాటను తలపిస్తోంది. కర్లగట్ట నుంచి సోమాపురం, దండికుప్పం మార్గం నుంచి కదిరిముత్తనపల్లె, గెల్లపల్లె క్రాసు నుంచి కోలాలతిమ్మనపల్లె, చిన్నారిదొడ్డి– రాళ్లబూదుగూరు మార్గం నుంచి కొత్తపేట మీదుగా శివకురుబూరు రోడ్డ దుస్థితికి చేరుకొంది.



# అనధికార లేఅవుట్లతో పంచాయతీ ఆదాయానికి గండి



తోటపల్లిగూడూరు,: మండలంలో అనధికార లేఅవుట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వాటిపై చర్యలు తీసుకోవాల్సిన పంచాయతీ అధికారులు ముడుపులు పుచ్చుకుని మిన్నకుండిపోతున్నారు. ఫలితంగా పంచాయతీలు ఆదాయాన్ని కోల్పోతున్నాయి. మండలంలోని ఆములూరు పంచాయతీలో 308(1), 309 సర్వేనెంబర్లలో సుమారు మూడు ఎకరాల్లో అక్రమ లేఅవుట్ సిద్ధం చేశారు. కానీ అధికారులెవరూ పట్టిం చుకోలేదు. మండలంలోని చింతోపు, ఆములూరు, అగ్రహం, మల్లికార్జునపురం గ్రామాల్లో విచ్చలవిడిగా లేఅవుట్లు వెలుస్తున్నాయి. ఆయా గ్రామాలకు చెందిన భూస్వాములు వైసీపీ నేతల అండదండలతో అక్రమ లేఅవుట్లు సిద్ధం చేశారు. పంట పొలాల్లో లేఅవుట్లు వేయాలంటే ఆ భూమిని ఇళ్ల స్థలాలు కింద కన్వెర్షన్ చేయాలి. అయితే రియల్టర్లు కన్వెర్షన్ చేయకుండానే లేఅవుట్లు వేసి ప్లాట్లు విక్రయిస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన వివిధ రకాల పన్నులు లేఅవుట్లు సిద్ధం చేస్తున్నారు. అంతేకాక నుడా అనుమతులు కూడా పొందాలి. పంచాయతీల్లో వేసే లే అవుట్లలో 10 శాతం భూమిని పంచాయతీలకు ఇవ్వాలి. లాగే డ్రైయిన్లు, విద్యుత్, తాగునీరు వంటి సౌకర్యాలను కల్పిం చాలి. అవేమీ లేకుండానే రియల్టర్లు నేరుగా ప్లాట్లు సిద్ధం చేస్తు న్నారు. వీటిని అడ్డుకోవాల్సిన పంచాయతీ వారు నోరుమెదపడం లేదు. ఈ అక్రమ లేఅవుట్లు ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో కాదు… నిత్యం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కనే వేస్తున్నారు. అక్రమ లేఅవుట్లపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీల ఆదాయానికి గండిపడకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కొలిక్కిరాని సిటీ కేబుల్ ప్రసారాలు



గుంటూరు : సిటీకేబుల్‌కు ఇతర నెట్ వర్క్‌ల నిర్వాహకుల మధ్య ఆధిపత్య పోరు కారణంగా గుంటూరు నగరంలో కేబుల్ ప్రసారాలు మూడ్రోజులుగా నిలిచాయి.కేబుల్ వ్యాపారంలో దూసుకుపోవాలని తలంపుతో విద్యుత్ శాఖ అధికారుల ద్వారా స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను వైసిపి ప్రజాప్రతినిధులు తొలగింపజేశారు. వీటి పునరుద్ధరణకు ప్రయత్నించిన మెకానిక్‌లపై రెండ్రోజులుగా కేసులు పెట్టించి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. దీంతో వారుకూడా వెనుకంజ వేశారు.సిటీ కేబుల్ యాజమాన్యం గత ప్రభుత్వ హయాంలో గుంటూరుతో సహా వివిధ పట్టణాల్లో అప్పట్లో ఉన్న కేబుల్ ఆపరేటర్లను తొలగించి వారిపై పోలీసు కేసులు పెట్టించి తన గుత్తాధిపత్యాన్ని పెంచుకుందని వైసిపి నేతలు చెబుతున్నారు. ఇందుకు ప్రతిగా సిటీ కేబుల్ కనెక్షన్ల స్థానంలో తమ కనెక్షన్లు తీసుకునేలా వినియోగదారులకు పలు ఆఫర్లుకూడా ఇస్తున్నారు. సెట్ అప్ బాక్సులను ఉచితంగా ఇస్తామని, మా కనెక్షన్లు తీసుకోవాలని వైసిపి నాయకుల అనుచరులు ఇళ్ల వెంబడి తిరుగుతున్నారు. స్టే ఉత్తర్వులున్నా విద్యుత్ అధికారులు తమవైర్లను తొలగించారని సిటీకేబుల్ కనెక్షన్లు ఇస్తున్న పలువురు ఆపరేటర్లు సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విద్యుత్ అధికారుల చర్యలపై ఆపరేటర్లు, సిటీ కేబుల్ యాజమాన్యాలు హైకోర్టులో సోమవారం కోర్టు దిక్కరణ పిటీషన్లు దాఖలు చేశారు. ఈ పిటీషన్లపై బుధవారం విచారణ జరగనున్నట్టు న్యాయవాదులు చెప్పారని ఆపరేటర్లు తెలిపారు.

# ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక



జరుగుమల్లి : స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీల్లో 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి వరకూ ఉపాధి హామీ పథకం చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్వామా పీడీ కె.శీనారెడ్డి,జిల్లా విజిలెన్స్ అధికారి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 200 పనులకు సంబంధించిన రూ.7 కోట్ల వివరాలను వివరాలను వెల్లడించారు. మేట్ల హాజరు పట్టికలో కూలీల నమోదు వివరాలు, నిర్ణయించిన పనుల కొలతలకు వివరాలను పరిశీ లించారు. ఎన్‌ఐసిలో చేసి రద్దు చేసిన 450పనుల గురించి అధికారులు ప్రశ్నించారు. రోడ్ల వెంట నాటిన మెక్కలవివరాలు అడిగి తెలుసుకొని తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రీసోర్సు పర్సన్ వెంకయ్య, అంబుడ్స్‌మెన్ మీరావళి, పంచాయతీ రాజ్ ఎఇ కోటా శ్రీహరి, ఎంపిడిఒ పి.రామకృష్ణ, ఎఫ్ఎలు, టిఎలు పాల్గొన్నారు. నాగులుప్పలపాడు : మండలంలో 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి వరకూ నిర్వహించిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్యామా పీడీ శీనారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడిగా బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ అనుచరుడు సంజయ్ సింగ్



న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ ఇవాళ రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 47 ఓట్లలో సంజయ్ సింగ్‌కు 40 ఓట్లు పోలయ్యాయి. బ్రిజ్ భూషణ్ తమను లైంగికంగా వేధించినట్లు మహిళా రెజ్లర్లు ఆరోపించిన కేసులో ఆయన సమాఖ్య బాధ్యతల నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికల్లో అనితా షీరాన్ ఓటమి పాలయ్యారు.

కామన్‌వెల్త్ క్రీడల్లో స్వర్ణం గెలిచిన అనితాకు టాప్ రెజ్లర్లు మద్దతు ఇచ్చారు. కానీ సమాఖ్య ఎన్నికల్లో మాత్రం బ్రిజ్ వర్గానికే పెద్ద పీట దక్కింది. కాగా, ఉత్తరప్రదేశ్ రెజ్లింగ్ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా సంజయ్ సింగ్ గతంలో పనిచేశారు. 2019 నుంచి డబ్ల్యూఎఫ్ఐ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సంయుక్త కార్యదర్శిగా చేశారు.

ఇక ఇదే ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ పోస్టు కోసం రేసులో ఉన్న మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఓటమి పాలయ్యారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్స్, సెక్రటరీ జనరల్, ట్రెజరర్, జాయింట్ సెక్రటరీస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోస్ట్ లు సైతం బ్రిజ్ సన్నిహితులే గెలుపొందారు..

# సంజు శాంసన్ సెంచరీ..




పార్ల్: భారత మిడిలార్డర్ బ్యాటర్ సంజూ శాంసన్(108: 113 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లు) వన్డే కెరీర్‌లో తొలి సెంచరీని పూర్తి చేశాడు. కేశవ్ మహరాజ్ వేసిన 44వ ఓవర్ ఆఖరి బంతికి సంజూ సింగిల్ తీసి వందకు చేరువయ్యాడు. తిలక్ వర్మ(52), రింకూ సింగ్(38) కూడా రాణించడంతో భారతజట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 296పరుగులు చేసింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాను నయా ఓపెనర్ రజత్ పటీధర్(22), సాయి సుదర్శన్(10) నిరాశపరిచారు. ఆ తర్వాత సంజు శాంసన్.. కెప్టెన్ కెఎల్ రాహుల్(21), తెలుగు కుర్రాడు తిలక్ వర్మ సాయంతో స్కోర్‌బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరూ సఫారీ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో సంజు శాంసన్ వన్డేల్లో తొలి శతకం, తిలక్ వర్మ తొలి అర్ధశతకాలను పూర్తి చేసుకున్నారు. నాలుగో వికెట్‌కు రికార్డు స్థాయిలో 116 పరుగులు జోడించారు. మొదట్లో నిదానంగా ఆడిన ఈ ఇద్దరూ కుదరుకున్నాక ధాటిగా ఆడి జట్టు స్కోర్ 200 దాటించారు. టీమిండియా 10 ఓవర్లకు 2 వికెట్ల నష్టానికి 59 పరుగులు చేసింది. కెప్టెన్ కేఎల్ రాహుల్(21)ను మల్డర్ పెవిలియన్ పంపాడు. దాంతో, భారత్ 101 వద్ద మూడో వికెట్ కోల్పోయింది.

కేశవ్ మహరాజ్ ఓవర్లో భారీ షాట్ ఆడి మల్డర్ చేతికి చిక్కడంతో తిలక్ ఖతర్నాక్ ఇన్నింగ్స్‌కు తెరపడింది. దాంతో, 217 రన్స్ వద్ద భారత్ నాలుగో వికెట్ పడింది. దక్షిణాఫ్రికా బౌలర్లు హెండ్రిక్స్‌కు మూడు, బర్గర్‌కు రెండు, విలియమ్స్, ముల్డర్, మహరాజ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

# మెరిసిన పూజ, స్నేహ్ రాణా

## ఆస్ట్రేలియా 219ఆలౌట్..భారత్ 98/1



ముంబయి: ఆస్ట్రేలియా మహిళలతో జరుగుతున్న ఏకైక టెస్ట్‌లో భారత మహిళలు సత్తా చాటారు. వాంఖడే వేదికగా గురువారం నుంచి ప్రారంభమైన టెస్ట్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాను కేవలం 219పరుగులకే టీమిండియా బౌలర్లు ఆలౌట్ చేశారు. బౌలింగ్‌లో పూజ వస్త్రాకర్(4/53), స్నేహ్ రాణా(3/56), దీప్తి శర్మ(2/45) రాణించి ఆస్ట్రేలియాను కట్టడి చేశారు. ఇంగ్లండ్‌ను 347 పరుగులతో చిత్తు చేసిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఆస్ట్రేలియాపైనే రాణించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా ఆది నుంచి తడబడింది. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ ఫొబె లిచ్‌ఫీల్డ్(0) రనౌటయ్యింది. ఆ తర్వాతి ఓవర్లోనే డేంజరస్ ఎలిసా పెర్రీ(4)ని పూజా వస్త్రాకర్ వెనక్కి పంపింది. బేత్ మూనీని(40 ), సథర్‌లాండ్(16) ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు. కానీ వరుస విరామాల్లో భారత బౌలర్లు వికెట్లు తీస్తూ కంగారూలను ఒత్తిడిలోకి నెట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ వికెట్ నష్టపోయి 98 పరుగులు చేసింది. షెఫాలీ వర్మ(40) ఔట్ కాగా.. స్మృతి మంధానా(43), స్నేహ్ రాణా(4) క్రీజ్‌లో ఉన్నారు. మంధాన–షెఫాలీ కలిసి తొలి వికెట్‌కు 90పరుగులు జతచేశారు. భారతజట్టు ఇంకా 121పరుగులు వెనుకబడి ఉంది.

# రెజ్లింగ్‌కి గుడ్‌బై : సాక్షి మాలిక్



న్యూఢిల్లీ :డబ్ల్యుఎఫ్ఐ చీఫ్‌గా బ్రిజ్ భూషణ్ సన్నిహితుని గెలుపుపై రెజ్లర్లు స్పందించారు. మహిళా రెజ్లర్లు వేధింపులను ఎదుర్కొంటూనే ఉంటారని ఈ ఎన్నికల ఫలితం స్పష్టం చేసిందని ప్రముఖ రెజ్లర్లు బజరంగ్ పూనియా, వినేష్ ఫొగట్, సాక్షిమాలిక్‌లు పేర్కొన్నారు. " ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదు. మాకు ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదు. రాజకీయాల కోసం ఇక్కడకు రాలేదు. న్యాయం కోసం పోరాడుతున్నాము, కానీ ఈ రోజు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సహాయకుడు డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడయ్యాడు " అని బజరంగ్ పూనియా ఆగ్రహం వ్యక్తం చేశారు. రెజ్లింగ్‌ను విడిచిపెట్టనున్నట్లు సాక్షి మాలిక్ ప్రకటించారు. "ఈ ఫెడరేషన్‌కి ఓ మహిళ అధ్యక్షురాలు కావాలనుకున్నాం. కానీ అది జరగలేదు" అని అన్నారు. ఈ దేశంలో న్యాయం ఎక్కడ దొరుకుతుందో అర్థం కావడం లేదని వినేష్ ఫోగట్ విమర్శించారు. తమ కెరీర్ అంధకారంలో ఉందని, ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంజయ్‌సింగ్ గతంలో ఉత్తరప్రదేశ్ రెజ్లింగ్ సంస్థకు ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. డబ్ల్యుఎఫ్ఐ చివరి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా, 2019 నుండి జాయింట్ సెక్రటరీ గా పనిచేస్తున్నారు. డబ్ల్యుఎఫ్ఐ ఉపాధ్యక్ష పదవి రేసులో ఉన్న ప్రస్తుత మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈ ఎన్నికల్లో ఓడిపోయారు. అధ్యక్ష పదవితో పాటు సీనియర్ వైస్ ప్రెసిడెంట్, నలుగురు ఉపాధ్యక్షులు, సెక్రటరీ జనరల్, కోశాధికారి, ఇద్దరు జాయింట్ సెక్రటరీలు, ఐదుగురు కార్యనిర్వాహక సభ్యుల భర్తీకి ఎన్నికలు జరిగాయి. డబ్ల్యుఎఫ్ఐ ఎన్నికల ప్రక్రియ జులైలో ప్రారంభమైంది. అయితే కోర్టు కేసుల కారణంగా ఆలస్యమైంది. దీంతో అంతర్జాతీయ రెజ్లింగ్ సంస్థ డబ్ల్యుఎఫ్ఐని సస్పెండ్ చేసింది. ఎన్నికలపై పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు విధించిన స్టేను ఇటీవల సుప్రీంకోర్టు రద్దు చేయడంతో ఎన్నికలకు లైన్ క్లియరైంది.

# ఆస్ట్రేలియా ఓపెనర్‌కు షాకిచ్చిన ఐసీసీ

ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాకు ఐసీసీ ఊహించని షాకిచ్చింది. అంతర్జాతీయ మ్యాచుల్లో ఐసీసీ నియమాలకు విరుద్ధంగా వ్యవహరించాడనే కారణంతో ఈ ఓపెనర్‌పై చర్యలకు ఉపక్రమించింది. పెర్త్‌లో పాకిస్థాన్‌తో జరిగిన తొలి టెస్టులో ఈ ఆసీస్ ఓపెనర్ భుజానికి నల్ల రిబ్బన్ ధరించి బ్యాటింగ్ చేశాడు. పాలస్తీనాకు మద్దతుగా తాను అలా చేశానని ఖవాజా చెప్పాడు. అయితే.. క్రికెట్ ఆస్ట్రేలియా, ఐసీసీ అనుమతి తీసుకోకుండా ఖవాజా నల్ల రిబ్బన్ ధరించడాన్ని ఐసీసీ తప్పుబట్టింది.'ఐసీసీ ప్లేయింగ్ కండీషన్స్ పేజీలో రాసున్న క్రికెటర్ల దుస్తులు, వస్తువుల నియంత్రణకు సంబంధించిన క్లాజ్ 'ఎఫ్'ను ఖవాజా ఉల్లంఘించాడు. అతడిపై ఏం చర్యలు ఉంటాయనేది అందులోనే రెండో భాగంలో ఉంది. ఖవాజా తొలి టెస్టులో బ్లాక్ రిబ్బన్ ద్వారా వ్యక్తిగత మెసేజ్‌ను ప్రదర్శించాడు. అయితే.. అతడు తన తప్పును అంగీకరించి.. మరోసారి అలా చేయనని చెప్పాడు' అని ఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది. ఉస్మాన్ ఖవాజా ఐసీసీ నియమ నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా ఆటగాళ్లు ఏదైనా మెసేజ్‌నుజెర్సీలు, బ్యాటుపై లేదా షూ, రిబ్బన్ బ్యాండ్‌ల ద్వారా ప్రదర్శించడం నేరం. ఈ నియమాల్ని అతిక్రమిస్తే ఐసీసీ చర్యలు తీసుకుంటుంది. ఖవాజా ఈ మధ్య పలు సందర్భాల్లో తన షూ మీద.. 'ఫ్రీడం అనేది మానవుల హక్కు', 'అందరి జీవితాలు సమానమే' వంటి మెసేజ్‌లతో వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. స్వదేశంలో పాక్‌తో జరిగిన తొలి టెస్టులో ఖవాజా తొలి ఇన్నింగ్స్‌లో 41, రెండో ఇన్నింగ్స్‌లో 90 పరుగులతో అద్భుతంగా రాణించాడు.

# న్యూజిలాండ్‌కు బిగ్ షాక్..



స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ముందు న్యూజిలాండ్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ కేన్ విలియమ్సన్, స్టార్ పేసర్ కైల్ జేమీసన్ బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ నుంచి వైదొలిగాడు. ఈ విషయాన్ని శుక్రవారం న్యూజిలాండ్ క్రికెట్ ధృవీకరించింది. కాగా బంగ్లాతో టీ20 సిరీస్‌కు న్యూజిలాండ్ క్రికెట్ తొలుత ప్రకటించిన జట్టులో విలియమ్సన్, జేమీసన్ ఇద్దరూ ఉన్నారు. అయితే మోకాలి గాయం నుంచి కోలుకుంటున్న విలియమ్సన్‌కు మరి కొన్ని రోజులు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే బంగ్లాతో సిరీస్ నుంచి కేన్ మామ తప్పుకున్నాడు. జేమీసన్ కూడా తన మోకాలి గాయం నుంచి పూర్తిగా కోలుకోలేదు. ఇక విలియమ్సన్ స్థానాన్ని యువ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్రతో న్యూజిలాండ్ క్రికెట్ భర్తీ చేసిది. అదే విధంగా జమీసన్ స్థానంలో పేసర్ ఢఫీ జట్టులో వచ్చాడు. కాగా విలయమ్సన్ తప్పుకోవడంతో మిచెల్ శాంట్నర్‌కు జట్టు పగ్గాలను కివీస్ సెలక్టర్లు అప్పగించారు. డిసెంబర్ 27న నేపియర్ వేదికగా జరగనున్న తొలి టీ20తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. న్యూజిలాండ్ టీ20 జట్టు: మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మార్క్ చాప్మన్, జాకబ్ డఫీ, ఆడమ్ మిల్నే, డారిల్ మిచెల్, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, బెన్ సియర్స్, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి, టిమ్ సౌథీ

# కేఎల్ రాహుల్ మంచి మనసు




టీమిండియా స్టాండింగ్ కెప్టెన్ కేఎల్ రాహుల్ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాడు. దక్షిణాఫ్రికాతో మూడో వన్డే అనంతరం తనకు వచ్చిన 'ఇంపాక్ట్ ఫీల్డర్' అవార్డును యువ ఆటగాడు సాయి సుదర్శన్‌కు త్యాగం చేశాడు.వన్డే వరల్డ్‌కప్–2023 నుంచి మ్యాచ్‌లో అద్భుతమైన ఫీల్డింగ్ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు కోచ్ దిలీప్ అవార్డులను అందజేస్తున్నాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో బెస్ట్ ఫీల్డర్‌గా కేఎల్ రాహుల్‌ను దిలీప్ ఎంపిక చేశాడు.తొలి రెం?డు మ్యాచ్‌లతో పాటు సిరీస్ డిసైడర్ మూడో వన్డేలో సైతం రాహుల్ అద్భుతమైన మూడు క్యాచ్‌లను అందుకున్నాడు. దీంతో రాహుల్‌కు ఇంపాక్ట్ ఫీల్డర్ అవార్డు వరించింది. అయితే రాహుల్ ఇక్కడే తన మంచిమనుసును చాటుకున్నాడు. ఇదే మ్యాచ్‌లో సంచలన క్యాచ్‌ను అందుకున్న సాయిసుదర్శన్‌కు తన వచ్చిన మెడల్‌ను రాహుల్ ఇచ్చేశాడు. దీంతో డ్రెస్సింగ్ రూమ్‌లో సహచర ఆటగాళ్లు, కోచింగ్ స్టాప్ చప్పట్లు కొడుతూ రాహుల్‌ను అభినందించారు. కాగా ఈ మ్యాచ్‌లో సాయి సుదర్శన్ మెరుపు క్యాచ్‌ను అందుకున్నాడు. అవేష్ ఖాన్ బౌలింగ్‌లో దక్షిణాఫ్రికా విధ్వంసకర ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ మిడ్‌వికెట్ దిశగా షాట్ ఆడటానికి ప్రయత్నించాడు. అయితే షాట్ సరిగ్గా కనక్ట్ కాకపోవడంతో బంతి కాస్త గాల్లోకి లేచింది. ఈ క్రమంలో మిడ్ వికెట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సుదర్శన్.. డైవ్ చేస్తూ అద్భుతమైన క్యాచ్‌ను అందుకున్నాడు. ఇదే మ్యాచ్ టర్నింగ్ పాయింట్‌గా చెప్పవచ్చు. సుదర్శన్ క్యాచ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. కాగా దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను 2–1తో టీమిండియా సొంతం చేసుకుంది.

# మా కుర్రాళ్లకు ఇచ్చిన మెసేజ్ అదే



దక్షిణాఫ్రికా గడ్డపై ఆరేళ్ల తర్వాత భారత్ వన్డే సిరీస్ గెలిచింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఆధిపత్యం ప్రదర్శించి మూడు వన్డేల సిరీస్‌ను 2–1 తేడాతో సొంతం చేసుకుంది.కీలకమైన మూడో మ్యాచ్‌లో సెంచరీతో సంజూ శాంసన్ రాణించగా.. బౌలింగ్‌లో అర్ష్‌దీప్ అండ్ కో అదరగొట్టేసింది. సిరీస్ విజయం అనంతరం భారత కెప్టెన్ కేఎల్ రాహుల్, దక్షిణాఫ్రికా సారథి మార్‌క్రమ్ మాట్లాడారు.

"కుర్రాళ్లతో కలిసి ఆడటం ఎప్పుడూ బాగుంటుంది. వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఓటమి తర్వాత తొలిసారి మైదానంలోకి అడుగు పెట్టా. వన్డే సిరీస్ గెలవడం ఆనందంగా ఉంది. ఈ జట్టులోని ఆటగాళ్లతో ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌లు ఆడా. యువ క్రికెటర్లకు నేనిచ్చే సందేశం ఒక్కటే.. మీ ఆటను ఆస్వాదించండి. అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికే ప్రయత్నించండి. మిగతా వాటి గురించి ఆందోళన చెందొద్దు. జట్టులో వారి పాత్రను గుర్తు చేశాను. ఇప్పుడున్నవారిలో మంచి ఆటగాళ్లు ఉన్నారు. కానీ, కొందరికి అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన అనుభవం లేదు. అయినా వందశాతం తమ ప్రదర్శనను ఇవ్వడానికే ప్రయత్నించారు. ఐపీఎల్‌లో సంజూ శాంసన్ అద్భుతమైన ఆటగాడు. కానీ, జాతీయ జట్టుకు వచ్చేసరికి కొన్ని కారణాల వల్ల టాప్‌ఆర్డర్‌లో ఎక్కువగా అవకాశాలు రావడం లేదు. ఇవాళ మాత్రం తన సత్తా ఏంటో చూపించాడు" అని కేఎల్ వ్యాఖ్యానించాడు. "కీలకమైన మూడో వన్డేలో ఓడిపోవడం తీవ్రంగా బాధించింది. పార్ల్ మైదానం చాలా బాగుంది. భారీగా అభిమానులు మ్యాచ్ వీక్షించడానికి వచ్చారు. వారిని మేం నిరాశపరిచాం. జట్టులోని సభ్యులంతా మంచి ఫామ్‌లోనే ఉన్నారు. కానీ, సరైన దిశగా పయనించలేకపోయాం. చివరి వరకూ పిచ్‌లో ఎలాంటి మార్పు రాలేదు. భారత్ నిర్దేశించిన 290 పైచిలుకు లక్ష్యం ఛేదించగలమని భావించాం. బౌలింగ్‌లో బాగానే రాణించినప్పటికీ.. బ్యాటింగ్‌లో వెనకబడ్డాం. టాస్ అంశం కీలకమే కాదు. రాబోయే టెస్టు సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన చేసేందుకు ప్రయత్నిస్తాం. దక్షిణాఫ్రికాలోని రెండు గొప్ప మైదానాల్లో టెస్టులు జరగబోతున్నాయి. క్రికెట్ అభిమానులకు ఇది పండగే" అని దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్‌క్రమ్ తెలిపాడు.

# 'అతడొక టెస్టు బౌలర్




దుబాయ్ వేదికగా జరిగిన ఐపీఎల్–2024 వేలంలో ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ భారీ ధర పలికిన సంగతి తెలిసిందే. కమ్మిన్స్‌ను రూ.20.50 కోట్ల భారీ మొత్తం వెచ్చించి మరీ సన్‌రైజర్స్ హైదరాబాద్ సొంతం చేసుకుంది.అయితే కమ్మిన్స్ అంత భారీ ధరకు అమ్ముడుపోవడం పట్ల ఆస్ట్రేలియా మాజీ పేసర్ జాసన్ గిల్లెస్పీ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. కమ్మిన్స్‌కు టీ20ల్లో కంటే టెస్టుల్లోనే మంచి రికార్డు ఉందని గిల్లెస్పీ అభిప్రాయపడ్డాడు.'పాట్ కమ్మిన్స్ వరల్డ్‌క్లాస్ క్వాలిటీ బౌలర్.

అందులో ఎటువంటి సందేహం లేదు. అదే విధంగా మంచి కెప్టెన్ కూడా. కానీ టీ20లకు అతడి సరిపోడు. టీ20లో మంచి రికార్డుల కూడా లేవు. నావరకు అయితే కమ్మిన్స్ టెస్టు ఫార్మాట్ బౌలర్. టెస్టు క్రికెట్ అయితే అతడికి వెన్నతో పెట్టిన విద్య" అని సేన్ రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గిల్లెస్పీ పేర్కొన్నాడు. కాగా కమ్మిన్స్ ఐపీఎల్‌లో ప్యాట్ కమిన్స్ ఢిల్లీ తరఫున 12 మ్యాచ్‌లు, కోల్‌కతా తరఫున 30 మ్యాచ్‌లు ఆడాడు. మొత్తం 42 మ్యాచ్‌ల్లో 45 వికెట్లు పడగొట్టాడు. 2020 వేలంలో కేకేఆర్ అతనికి రూ. 15.50 కోట్లు ఇచ్చింది. అంతర్జాతీయ షెడ్యూల్ కారణంగా 2023 సీజన్‌లో కమిన్స్ ఆడలేదు. వరల్డ్ కప్‌లో జట్టును విజేతగా నిలిపి అతను మళ్లీ ఐపీఎల్‌లో అడుగు పెట్టాడు.

# జాతీయ బాక్సింగ్ టోర్నీకి ఐదుగురు



హైదరాబాద్, ఆట ప్రతినిధి: అకోలా (మహారాష్ట్ర) వేదికగా జరిగే జాతీయ బాక్సింగ్ టోర్నీకి తెలంగాణకు చెందిన ఐదుగురు బాక్సర్లు ఎంపికయ్యారు. ఈ నెల 19న మహబూబాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాక్సర్లు జాతీయ టోర్నీలో ప్రాతినిధ్యం వహించనున్నారు.

వీరిలో అనుముల సాయిభార్గవ్‌రెడ్డి, శ్రీకర్‌కుమార్, నిఖిల్‌గౌడ్, శ్రీశాంత్ పసిడి పతకాలతో మెరువగా, బాలాజీ రజతం దక్కించుకున్నాడు. వీరంతా ఈ నెల 24 నుంచి జరిగే జాతీయస్థాయి టోర్నీలో బరిలోకి దిగనున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**